తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం






శుక్రవారం జనవరి 2, 2026 | సంపుటి :03 | సంచిక :182 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,


## తిరుమల లడ్డూకు భలే గిరాకీ




### భారీగా పెరిగిన ప్రసాదం అమ్మకాలు

గత ఏడాది తిరుమలలో లడ్డూ ప్రసాదాలను రికార్డు స్థాయిలో విక్రయించారు. 2024తో పోలిస్తే 2025లో 10 శాతం అదనంగా భక్తులకు విక్రయించినట్లు తితిదే తెలిపింది. 2024లో 12.15 కోట్ల లడ్డూలు అమ్మగా.. 2025లో ఆ సంఖ్య 13.52 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా డిసెంబర్ 27న 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారని పేర్కొంది. పేజ 2లో ▶

## చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు

### పలుచోట్ల పొగమంచుతో ఇబ్బందులు

హైదరాబాద్,జనవరి1: ఏపీ, తెలంగాణా రాష్ట్రాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఎన్నడూలేని విధంగా గత నెలరోజుల నుంచి ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగిపోవడంతో ప్రజలు వణికిపోతున్నారు. ప్రస్తుతం.. తెలంగాణ వ్యాప్తంగా సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కురియడంతో వాహనదారులు, పేజ 2లో ▶



## శ్రీశైలంలో న్యూ ఇయర్ రద్దీ



శ్రీశైలంమల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. గురువారం వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆర్జిత సేవలు, అభిషేకాలు నిలిపివేశారు. భక్తులకు అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. స్వామివారి దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది.

# సందడిగా మారిన లోక్‌భవన్

## గవర్నర్‌కు సిఎం, మంత్రుల శుభాకాంక్షలు

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): న్యూ ఇయర్ సందర్భంగా లోక్‌భవన్‌లో వేడుకలు జరిగాయి. గవర్నర్ విష్ణుదేవ్ వర్మను పలువురు కలిసి అభినందనలు తెలిపారు. దీంతో లోక్‌భవన్ సందడిగా మారింది. సిఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు కలిసి పుష్పగుచ్చం అందించి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ,హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని , ప్రజలకు న్యాయవ్యవస్థ, ప్రభుత్వ ద్వారా మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. పలువురు మంత్రులు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసి విషెస్ చెప్పారు. మంత్రులు వివేక్ వెంకటస్వామి, సీతక్క, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ గవర్నర్ కు పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా పలువురు కాంగ్రెస్, బీజేపీ నేతలు



## కొత్త ఏడాదిలోనూ ధరల పరుగుల



### స్వల్పంగా పెరిగిన బంగారం..తగ్గిన వెండి

కొత్త సంవత్సరం తొలి రోజునే బంగారం ధరల్లో పెరుగుదల కనిపించింది. గత మూడు రోజుల బేరిష్ ట్రెండ్‌కు బ్రేకులు చెబుతూ గురువారం పసిడి ధర స్వల్పంగా పెరిగింది.

## రేషన్ షాపుల ద్వారా గోధుమపిండి పంపిణీ



ప్రారంభించిన పౌరసరఫరాలశాఖ ఎండీ ఢిల్లీ రావు

## పాలమూరుపై ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

ప్రాజెక్టు పూర్తి చేయాలంటే 80 వేల కోట్లు కావాలని వెల్లడి

27వేల కోట్లు ఖర్చేచేశామన్న బిఆర్ఎస్ తట్టెడు మట్టి ఎత్తలే

కార్యక్రమంలో పాల్గొన్న సిఎం రేవంత్, తదితరులు

## రాజస్థాన్‌లో ఉగ్రకుట్ర భగ్నం

150 కేజీల అమ్మోనియం నైట్రేట్ సీజ్



## లోక్‌భవన్‌లో న్యూఇయర్ వేడుకలు.. పాల్గొన్న గవర్నర్ దంపతులు



విజయవాడ: లోక్‌భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్బార్ హాల్‌లో జరిగిన వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సమీరా నజీర్ దంపతులు కేక్ కట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) విజయానంద్ దంపతులు.. గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. లోక్ భవన్ అధికారులు, సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

### 5 రకాల భూములు 22ఏ జాబితా నుంచి తొలగింపు

అమరావతి: నూతన సంవత్సరం వేళ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 5 రకాల కేటగిరిలకు చెందిన భూములను 22ఏ జాబితా నుంచి తొలగించింది. ఈ మేరకు నూతన సంవత్సరంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తొలి సంతకం చేశారు. మిగిలిన 4 రకాల భూములపై త్వరలో జీవోఎంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ భూములను 22ఏ జాబితా నుంచి పూర్తిగా తొలగించినట్లు మంత్రి చెప్పారు.



## నెలరోజుల పాటు రోడ్డు భద్రతా మాసోత్సవాలు

### పోస్టర్‌ను ఆవిష్కరించిన మంతరి పొన్నం





## రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు: ఉత్తమ్

హైదరాబాద్: పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న ద ృష్ట్యా 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు.

## ప్రజల గుండెల్లో కేసీఆర్ శాశ్వతం: కేటీఆర్

హైదరాబాద్: గెలుపోటములు తాత్కాలికమని.. ప్రజల గుండెల్లో కేసీఆర్ శాశ్వతమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ తిరోగమనం ప్రారంభమైందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో పార్టీ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడారు."యూరియా కోసం రైతులు చలికి వణుకుతూ క్యూలైన్‌లో ఉన్నారు. భాజపా, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటై మనపై కత్తులు దూస్తున్నాయి. మనల్ని తుదముట్టించేందుకు రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ప్రజల ఆశీర్వాదం ఉన్నంతవరకు మనల్ని ఎవరూ ఏం చేయలేరు. మనం విజయం సాధిస్తాం.. ధర్మం మనవైపు ఉంది" అని కేటీఆర్ అన్నారు.



## కొత్త ఆశలతో..కొత్త ఏడాదిలోకి ప్రవేశం

### ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ముర్ము, మోదీ



న్యూఢిల్లీ,జనవరి1: పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ.. కొత్త ఆశలతో ప్రపంచం కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టింది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ దేశవ్యాప్తంగా సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ దేశ ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. 'నూతన సంవత్సరం సందర్భంగా దేశంలో, విదేశాల్లో ఉన్న భారతీయులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరం కొత్త శక్తి, సానుకూల మార్పులకు ప్రతీక. ఆత్మపరిశీలనకు, కొత్త సంకల్పాలు తీసుకొనేందుకు మంచి అవకాశం. ఈ సందర్భంగా దేశాభివృద్ధి, సామాజిక సామరస్యం, పర్యావరణ పరిరక్షణపై మన నిబద్ధతను చాటుకుందాం. ఈ 2026 మనందరి జీవితాల్లో శాంతి, సంతోషం తీసుకురావాలని.. మరింత బలైమన, సుసంపన్నమైన భారత నిర్మాణానికి కొత్త శక్తిని నింపాలని ఆకాంక్షిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ ఏడాది అందరికీ శాంతి, ఆరోగ్యం, ఆనందం శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నా. బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే మన సమష్టి సంకల్పాన్ని బలోపేతం చేయాలని కోరుకుంటున్నట్లు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ఈ ఏడాది అందరికీ అద్భుతమైన సంవత్సరం కావాలని కోరుకుంటున్నాను. 2026లో మీ అన్ని ప్రయత్నాలు విజయవంతం కావాలని.. మంచి ఆరోగ్యం, శ్రేయస్సు ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నా. సమాజం శాంతి, ఆనందంతో ఉండాలని కోరుకుంటున్నట్లు -ప్రధాని మోదీ వెల్లడించారు. అలాగే పలువురు కేంద్రమంత్రులు తమ సందేశాన్ని తెలిపారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## అసెంబ్లీలో మేమూ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తాం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ):నదీ జలాలపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు ఉపన్యాసాలు ఇస్తారా అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనుకుంటే బీఅర్ఎస్‌కు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సభలో సమాన హక్కులు ఇవ్వాలని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. 'మేము మీ దగ్గర నుంచి ఏమి నేర్చుకోవాలి. చెక్‌డ్యాంలు ఎలా ఫెయిల్ చేయాలో నేర్పిస్తారా అన్నారు. మేడిగడ్డ ఎలా పేల్చామో చెబుతారా. సుంకిశాల ఎలా కూల్చామో చూపిస్తారా. వట్టెం పంప్ హౌస్ ఎలా ముంచామో వివరిస్తారా. కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులన్నింటినీ కేఆర్ఎంబీకి ఎలా ధారాదత్తం చేశారో చెప్పబోతున్నారా. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికైనా అదనంగా నీళ్లు అందించిందా' అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క చెరువునూ బాగు చేయలేదని, ఒక్క కాలువనూ మరమ్మత్తు చేయలేదని విమర్శించారు.

## పాలమూరుపై ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

మొదటి పేజీ తరువాయి

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న దృష్ట్యా 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం త్టటెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం

## రేషన్ షాపుల ద్వారా గోధుమపిండి పంపిణీ

మొదటి పేజీ తరువాయి

విజయవాడ,జనవరి1(ఆర్ఎన్ఎ):రేషన్ దుకాణాల ద్వారా గురువారం నుంచి ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోధుమపిండి పంపిణీని ప్రారంభించింది. ఈ మేరకు ఈ పంపిణీ కార్యక్రమాన్ని పౌరసరఫరాలశాఖ ఎండీ ఢిల్లీ రావు, కలెక్టర్ కలెక్టర్ లక్ష్మీశా, జాయింట్ కలెక్టర్ ఇలాక్కియా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు ఢిల్లీ రావు. నేటి నుంచి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అదనంగా నిత్యావసర వస్తువులు అందజేస్తున్నామని తెలిపారు. బియ్యం, పంచదారతో పాటు, గోధుమపిండి, జొన్నలు కూడా ఇస్తున్నామని వెల్లడించారు. ఇటీవల సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించినప్పుడు ప్రజలకు నాణ్యమైన గోధుంపిండి తక్కువ ధరకు ఇవ్వాలని సూచించారని ప్రస్తావించారు. తమ ఉన్నతాధికారులు ఎఫ్‌సీఐతో కో ఆర్డినేట్ చేసుకుని 1850 టన్నుల గోధుమపిండి ప్రతి నెలా వచ్చేలా మాట్లాడారని తెలిపారు. మంచి ప్యాకింగ్‌తో చక్కీ గోధుమపిండిని ప్రజలకు కిలో రూ. 20లకే అందజేస్తున్నామని వెల్లడించారు. ప్రతి శాంపిల్‌ను తమ క్వాలిటీ వింగ్ పరిశీలించిన తర్వాతే ప్యాకింగ్ చేయించారని చెప్పుకొచ్చారు. 17లక్షల కార్డు హోల్డర్స్‌కు ఇచ్చేందుకు ఇప్పుడు స్టాకు ఉందని తెలిపారు. జిల్లా కేంద్రాలతో పాటు, ఆ తర్వాత ఇతర ప్రాంతాల్లో కూడా ఈ గోధుమపండి అందజేస్తామని వివరించారు. ఇప్పుడు ఆరు జిల్లాల్లో అమలు చేస్తున్నామని, వచ్చే నెల మరో రెండు జిల్లాల్లో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఢిల్లీ రావు సూచించారు.రేషన్ షాపుల ద్వారా ప్రజలకు ఈరోజు నుంచి చక్కీ గోధుమపిండి పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. పిల్లలు, వృద్ధులకు మంచి న్యూట్రిషన్ ఫుడ్‌గా ఇది బాగా ఉపయోగపడుతుందని వెల్లడించారు. హెల్తీ గోధుమపిండితో ఆరోగ్యం కూడా బాగుంటుందని కలెక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు.

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

### 5 రకాల భూములు 22ఏ జాబితా నుంచి తొలగింపు

మొదటి పేజీ తరువాయి

ప్రైవేట్ పట్టా భూములకు ఎవరు దరఖాస్తు చేసుకున్నా అధికారులు దానిని సుమోటోగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రస్తుత, మాజీ సైనిక ఉద్యోగుల భూములకు సంబంధించిన పత్రాలు ఉంటే నిషిద్ధ జాబితా నుంచి తొలగించాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల భూములను కూడా 22ఏ నుంచి తొలగించాలని ఆదేశించారు. రైతులు, భూ యాజమానుల హక్కులను రక్షించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి అన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వం సరిదిద్దుతోందన్నారు. రైతులు, భూ యాజమానుల హక్కులు రక్షించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమన్నారు. రెండు నెలల్లో ఫ్రీ హోల్డ్ భూములపై జీవోఎం సానుకూల నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఫిబ్రవరి నుంచి ఫ్రీ హోల్డ్ అమలు చేసేలా జీవోఎం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. రేపట్నుంచి ఇంటింటికీ వచ్చి కొత్త పాస్ పుస్తకాలను సిబ్బంది రైతులకు అందిస్తారని తెలిపారు. భూముల విషయంలో తప్పు జరిగిందని తేలితే తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. భూముల అక్రమాల నివారణకు ప్రత్యేకంగా యాప్‌ను తీసుకువస్తున్నామన్న మంత్రి... యజమాని భూమికి సంబంధించి సర్వే నెంబర్‌తో ఆధార్ లింక్ చేస్తున్నట్లు వివరించారు. పరిష్కరించ లేని వ్యక్తిగత సమస్యలు ఎక్కువగా గ్రీవెన్స్‌లో వస్తున్నాయని, ఒవర్ వర్క్ లోడ్ వల్లే తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజలకు సకాలంలో సేవలందించ లేకపోతున్నారన్నారు. వీలైనంత త్వరగా పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు.

## రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు: ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

“పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోంది” అని ఉత్తమ్ మండిపడ్డారు.

## నెలరోజుల పాటు రోడ్డు భద్రతా మాసోత్సవాలు

మొదటి పేజీ తరువాయి

యాదాద్రి భువనగిరి,జనవరి1: రాష్ట్రంలో నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు- 2026 కొనసాగుతాయని రోడ్డు రవాణా శాక మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.యాదగిరి గుట్టలో నేటి నుంచి ప్రారంభం కానున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2026 పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రతి పౌరుడు రోడ్డు భద్రత మాసోత్సవ అవగాహన సదస్సులో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ సమన్వయంతో ప్రతి విద్యార్థి దగ్గర, వారి తల్లిదండ్రుల నుండి రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తామనే హామీ పత్రం తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పాఠశాల రోడ్ సేఫ్టీ క్లబ్‌లో చేరాలని సూచించారు. భవిష్యత్ అంతా రోడ్ సేఫ్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ ప్రయత్నం జరుగుతుందని వివరించారు. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ అధికారులు విడుదల చేసిన నివేదికల్లో అనేక మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లే జరుగుతున్నాయని, అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రవాణా శాఖ పక్షాన తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో అపశృతి

### స్విస్ హోటల్‌లో పేలుడుకు 40మంది మృతి

న్యూఢిల్లీ,జనవరి1 నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఓ బార్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ మేరకు స్థానిక అధికారిక వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరో 100 మందికి గాయపడినట్లు తెలిపాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. బార్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుగుతుండగా అర్ధరాత్రి 1.30 గంటలకు ఈ పేలుడు చోటుచేసుకుంది. పేలుడు ధాటికి భారీగా మంటలు చెలరేగాయి. సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఈ ఘటనలో ఉగ్ర కుట్ర లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. బాణసంచా కారణంగా ఈ పేలుడు సంభవించి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.
స్విస్ ఆల్ప్స్ పర్వతశ్రేణుల నడుమ ఉన్న ఈ క్రాన్స్ మోంటానా నగరం ప్రముఖ పర్యాటక స్థలం. ఏటా డిసెంబరు-జనవరి సమయంలో ఇక్కడ పర్యాటకుల తాకిడి విపరీతంగా ఉంటుంది. గత కొంతకాలంగా ఇక్కడ కార్చిచ్చులు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం.

## తిరుమల లడ్డూకు భలే గిరాకీ

మొదటి పేజీ తరువాయి

ఏడాదిగా ప్రతిరోజూ 4 లక్షల వరకు లడ్డూలను తయారుచేస్తున్నట్లు తితిదే తెలిపింది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుంచి 10 లక్షల లడ్డూలు భక్తులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించింది. శ్రీవారి పోటులో 700 మంది సిబ్బంది రెండు షిఫ్టుల్లో శ్రమిస్తూ నియమ, నిష్ఠలతో ప్రసాదాలను తయారుచేస్తున్నట్లు వెల్లడించింది. ఇటీవల కాలంలో లడ్డూ నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తితిదే పేర్కొంది.

## చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు

మొదటి పేజీ తరువాయి

ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లో నూతన సంవత్సరం రోజు మంచుదుప్పటి పరచుకుంది. దీంతో ఉదయం 9 గంటలు దాటినా సూరీడు దర్శనమివ్వలేదు. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. కోహీర్, సిర్పూర్ ప్రాంతాల్లో నెల రోజులుగా 5 నుంచి 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవు తున్నట్లు అధికారులు తెలిపారు. ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, జనగాం, మెదక్, రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో చలి తీవ్రత బాగా పెరిగిపోయింది. నగర శివారు ప్రాంతాల్లోనూ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. అక్కడి ప్రాంతాల్లో 8 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక.. ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో విపరీతమైన
చలి ప్రభావం కనిపిస్తోంది. రాబోయే మూడు రోజుల్లో కోస్తాంధ్ర, యానాం, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ తీర ప్రాంతాల్లోనూ కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని ఐఎండీ అంచనా వేస్తోంది. జనవరి 1 తర్వాత వాతావరణంలో చాలా మార్పులు ఉండే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం కూడా విపరీతంగా చలి తీవ్రత కనిపిస్తోంది. ఉత్తర భారతదేశం నుంచి చల్లటి పవనాలు వీడయడం వల్లనే ఉష్ణోగ్రతలు తగ్గాయని ఐఎండీ పేర్కొంది.

## కొత్త ఏడాదిలోనూ ధరల పరుగుల

మొదటి పేజీ తరువాయి

గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 11.00 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర నిన్నటితో పోలిస్తే స్వల్పంగా పెరిగి రూ.1,35,060కు చేరుకుంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా సుమారు రూ.150 మేర పెరిగి రూ.1,23,800కు చేరుకుంది. వెండి ధర మాత్రం మరింతగా తగ్గింది. కిలో వెండి రేటు నిన్నటితో పోలిస్తే సుమారు రూ.1000 మేర తగ్గి రూ.2,38,000కు చేరుకుంది. సుంకాల ప్రభావం, ఫెడ్ వడ్డీ రేటు కోతపై పెరుగుతున్న అంచనాలు, కేంద్ర బ్యాంకుల పసిడి కొనుగోళ్లు వంటివి బంగారానికి మళ్లీ డిమాండ్ పెంచుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే, నేడు ట్రేడింగ్ ఓ మోస్తరుగా ఉండటంతో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కూడా ఆ మేరకు పరిమితమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అయితే రోజులు గడిచే కొద్దీ మళ్లీ వీటి ధరలు మళ్లీ పెరగడం పక్కా అని చెబుతున్నారు.

## రాజస్థాన్‌లో ఉగ్రకుట్ర భగ్నం

మొదటి పేజీ తరువాయి

### 150 కేజీల అమ్మోనియం నైట్రేట్ సీజ్

జయపుర,జనవరి1: రాజస్థాన్‌లో ఉగ్రవాదులు భారీ ఉగ్రకుట్రకు పన్నాగం పన్నారు. పెద్ద స్థాయిలో బాంబు పేలుళ్లకు ప్లాన్ చేశారు. అయితే, పోలీసులు అప్రమత్తం అవ్వటంతో ఉగ్రకుట్ర భగ్నం అయింది. టోంకోలో ఓ మారుతీ కారులో తరలిస్తున్న 150 కేజీల అమ్మోనియం నైట్రేట్‌ను పోలీసులు సీజ్ చేశారు. నిందితులు ఎంతో తెలివిగా ఎవ్వరికీ అనుమానం రాకుండా ఉండేందుకు యూరియా బస్తాల్లో అమ్మోనియం నైట్రేట్‌ను తరలించడానికి ప్రయత్నించారు. అమ్మోనియం నైట్రేట్‌తో పాటు 200 దాకా ఎక్స్‌ప÷-లోజివ్ బ్యాటరీలు, 1100 మీటర్ల పొడువైన వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అనుమానితులను అరెస్ట్ చేశారు. వారిని సురేంద్ర, సురేంద్ర మోచీగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం

గిరిజన ప్రాంతాలకు రహదారులు, మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. వన్యప్రాణి సంరక్షణలో భాగంగా 'హనుమాన్ ప్రాజెక్టు' ద్వారా అడవులు, జంతు సంపద రక్షణకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ముఖ్యంగా ఏనుగుల బెడదను నియంత్రించేందుకు కుంకీలు, ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. మానవ ? వన్యప్రాణి సంఘర్షణకు శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ, ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా తమ పాలన కొనసాగుతోందని తెలిపారు. పరిపాలనా సంస్కరణలతో పాటు సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమతుల్యత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. 2025లో పవన్ కల్యాణ్‌కు కేటాయించిన శాఖలపై తనదైన ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, పవన్ కల్యాణ్ కార్యాచరణతో ఏపీ అన్ని రంగాల్లో మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పుకొచ్చారు. గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలన రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు.

## ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ కిక్కు

### భారీగా సాగిన మద్యం అమ్మకాలు

### డిసెంబరులో రూ.5,102 కోట్ల మద్యం విక్రయం

హైదరాబాద్,జనవరి1: రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు నూతన సంవత్సర జోష్ మరింత కిక్కిచ్చింది. మంగళ, బుధవారాలు రెండు రోజుల్లో ఏకంగా రూ.750 కోట్లకుపైగా మద్యం విక్రయాలు జరిగాయి. డిసెంబరు నెలలో మొత్తమ్మీద రూ.5,102 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబరు నెలకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ చరిత్రలో అమ్మకాలు, ఆదాయం ఇదే అత్యధికం కావడం గమనార్హం. అటు.. కొత్త మద్యం వ్యాపారులకు కూడా తొలినెలలోనే కాసుల వర్షం కురిసింది. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు 2024 డిసెంబరులో రూ.3,800 కోట్లు, 2023 డిసెంబరులో రూ.4,297 కోట్లు మాత్రమే. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి రూ.1,300 కోట్లకుపైగా అధికంగా మద్యం విక్రయాలు జరిగాయి. భారీగా మద్యం విక్రయాలు ఉండవచ్చని అంచనా వేసిన ఎక్సైజ్‌శాఖ స్టాక్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. కాగా, రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. కొత్త మద్యం పాలసీ ద్వారా నవంబర్‌లో దుకాణాలను కేటాయించగా.. డిసెంబరు ఒకటో తేదీ నుంచి కొత్త వ్యాపారులు విక్రయాలు ప్రారంభించారు. వారికి డిసెంబరులో స్థానిక సంస్థల ఎన్నికలు రావడం, తర్వాత క్రిస్మస్, ఇప్పుడు నూతన సంవత్సర వేడుకలు కలిసి వచ్చాయి. డిసెంబరు తొలి రెండు వారాల్లో పెళ్లిళ్లు, పర్యాటక ప్రాంతాల్లో ఈవెంట్లతోనూ మద్యం అమ్మకాలు పెరిగాయి. డిసెంబరు 30న ఒక్క రోజే రూ.375 కోట్ల విక్రయాలు నమోదవగా.. 31న సాయంత్రానికే అమ్మకాలు రూ.350 కోట్లు
దాటేశాయి. అర్ధరాత్రి 12గంటల వరకు మద్యం దుకాణాలు, ఒంటి గంట వరకు బార్లు తెరిచి ఉంచేందుకు ఎక్సైజ్‌శాఖ అనుమతి ఇవ్వడంతో అమ్మకాలు మరింత భారీగా నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కొత్త వ్యాపారులకు తొలినెలలోనే మంచి



# పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీకి శుభాకాంక్షలు వెల్లువ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



నూతన సంవత్సర సందరరేగా శేర్లింగంపల్లి పిఏసి చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని శేర్లింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామక ృష? వెలేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ఆధ్వర్యంలో అరికెపూడి గాంధీని కలిసి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ నియోజకవర్గంలో ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మనిషిగా మన్ననలు పొందాలని చెప్పారు. అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టిముక్కల పెద్ద భాస్కరరావు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆయనకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాండవ క ృష? జి ప్రసాద్ రవి కిరణ్ శ్రీధర్ రావు సూర్యనారాయణ నాని తదితరులు పాల్గొన్నారు.

# రూ.3,000 కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా...



**గున్నాల అనిల్ రెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర?న్
- జీహెచ్ఎంసీ 'వన్-టైమ్ సెటిల్మెంట్' (ఓటీఎస్)
- 10% మొత్తాన్ని అసలుతో పాటు ఒకేసారి చెల్లిస్తే, మిగిలిన 90% వడ్డీని మాఫీ...
- పెండింగ్లో ఉన్న ఫ్లైఓవర్లను ఏప్రిల్ నాటికి పూర్తి
- పారిశుద్ధ్యంపై 300 వార్డుల్లో నిరంతరం ప్రత్యేక డ్రైవ్ ....
- జీహెచ్ఎంసీ చరిత్రలోనే తొలిసారిగా రూ.2,000 కోట్ల...
- రికార్డు స్థాయిలో పన్ను వసూలు

హైదరాబాద్ నగరంలో కొందరు ఆస్తి పన్నును తక్కువగా చెల్లిస్తున్నట్లు గుర్తించామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర?న్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఆస్తి పన్ను వసూళ్లపై భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. రానున్న 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఏకంగా రూ.3,000 కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర?న్ బుధవారం ప్రకటించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు ఇప్పటికే రూ.1,512 కోట్లు వసూలు చేశామని, ఇది గత ఏడాదితో పోలిస్తే 8 శాతం అధికమని ఆయన వెల్లడించారు.

నగరంలో ఇటీవల నిర్వహించిన జీఐఎస్ ఆధారిత సర్వేలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని కమిషనర్ తెలిపారు. ఈ సర్వేలో 1.02 లక్షలకు పైగా ఆస్తులు పన్ను పరిధిలో లేవని లేదా తక్కువ పన్ను చెల్లిస్తున్నాయని గుర్తించినట్లు వివరించారు. ఈ ఆస్తుల ద్వారా అదనంగా రూ.500 కోట్ల వరకు ఆదాయం సమకూరే అవకాశం ఉందని, ఈ అంచనాలతోనే వచ్చే ఏడాది లక్ష్యాన్ని పెంచినట్లు పేర్కొన్నారు.

అదే సమయంలో, ఆస్తి పన్ను బకాయిలు పేరుకుపోయిన వారికి జీహెచ్ఎంసీ 'వన్-టైమ్ సెటిల్మెంట్' (ఓటీఎస్) పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద, పేరుకుపోయిన వడ్డీలో 10% మొత్తాన్ని అసలుతో పాటు ఒకేసారి చెల్లిస్తే, మిగిలిన 90% వడ్డీని మాఫీ చేయనున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోకి కొత్తగా వచ్చిన పట్టణ స్థానిక సంస్థలకు కూడా ఈ ఓటీఎస్ వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు.

గత ఆర్థిక సంవత్సరంలో జీహెచ్ఎంసీ చరిత్రలోనే తొలిసారిగా రూ.2,000 కోట్ల మైలురాయిని దాటి రికార్డు స్థాయిలో పన్ను వసూలు చేసింది. పెరిగిన ఆదాయంతో నగరంలో రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల పనులను మరింత వేగవంతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.


పరిశుభ్రతలో నగరాన్ని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా 2026లో క ృషి చేస్తామని ఆయన అన్నారు. 2025 స్వచ్ఛ సర్వేక్షణ్లో జాతీయ స్థాయిలో జీహెచ్ఎంసీ ఆరో ర్యాంకును సాధించిందని గుర్తు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 650 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 2 వేల కిలోమీటర్ల వరకు విస్తరించిందని అన్నారు.

వార్డులు కూడా 150 నుంచి 300కు పెరిగాయని జీహెచ్ఎంసీ కమిషనర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పారిశుద్ధ్యంపై 300 వార్డుల్లో నిరంతరం ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోందని తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.3 వేల కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

జీఐఎస్ సర్వే ద్వారా 14 లక్షల ప్రాపర్టీలను సర్వే చేసినట్లు పేర్కొన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే నగర పౌరులు తమ ఆస్తి పన్నును నేరుగా జీహెచ్ఎంసీ వెబ్ సైట్, యాప్ ద్వారా చెల్లించవచ్చని సూచించారు. హైదరాబాద్ నగరంలో రవాణా సదుపాయం మరింత మెరుగుపర్చేందుకు పెండింగ్లో ఉన్న ఫ్లైఓవర్లను ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని అన్నారు.

# జనవరి 10 కల్లా మున్సిపల్

- ఓటర్ల జాబితాలు రెడీ...
- బీసీ రిజర్వేషన్లు ఖరారు...
- వెంటనే షెడ్యూల్ ?
- కొత్తగా ఖరారు చేసిన వార్డుల ప్రకారం... బూతుల ఏర్పాట్లు...



తెలంగాణ రాజ పత్రము
THE TELANGANA GAZETTE
PART-II EXTRAORDINARY
PUBLISHED BY AUTHORITY
No. 717] HYDERABAD, TUESDAY, DECEMBER 9, 2025.
NOTIFICATIONS BY HEADS OF DEPARTMENTS, Etc.
GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
FORM I
(Rule 8)
DELIMITATION OF WARDS IN GREATER HYDERABAD MUNICIPAL CORPORATION PRELIMINARY NOTIFICATION.
GHMC

**గున్నాల అనిల్ రెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రత్యేక ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి రూపు మీద ఉంది అదే ఊపుని జిహెచ్ఎంసి ఎన్నికల్లో కొనసాగించాలని ఆలోచనలు చక చక అధికారులతో పనులు అయ్యే విధంగా పావులు






కదుపుతుంది.

పరిషత్ ఎన్నికల కంటే ముందే మున్సిపల్ ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితాల తయారీ , ప్రచురణకు సంబంధించి తాజా షెడ్యూల్ను విడుదల చేసింది. కొత్తగా ఖరారు చేసిన వార్డుల ప్రకారం ఓటర్ల జాబితాలను పదో తేదీలోపు ఖరారు చేసి ప్రకటించనున్నారు.

### ఓటరు జాబితా షెడ్యూల్ విడుదల

మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు త్వరలోనే ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ వైపు గా అడుగులు వేస్తోంది. పాలక వర్గాల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో, వార్డుల వారీగా ఓటరు జాబితాలను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ అధికారులను ఆదేశించింది. అసెంబ్లీ నియోజకవర్గాల ఓటరు జాబితా ఆధారంగా ఈ విభజన ప్రక్రియ కొనసాగనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ, అభ్యంతరాల స్వీకరణ ,తుది జాబితా ప్రచురణ జనవరి పదో తేదీకి పూర్తి చేయనున్నర్నా.

### చట్టబద్ధంగా ప్రక్రియ

ముందుగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించి, స్థానిక ప్రజల నుంచి సలహాలు, సూచనలు ,అభ్యంతరాలను స్వీకరిస్తారు. మార్పులు చేర్పులు పూర్తయిన తర్వాత, నిర్దేశించిన గడువులోగా తుది ఓటరు జాబితాను వార్డుల వారీగా ప్రదర్శిస్తారు. వార్డుల విభజన , రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ కూడా దీనికి సమాంతరంగా సాగుతోంది. ముఖ్యంగా పెరిగిన జనాభాకు అనుగుణంగా వార్డుల పునర్విభజన చేపట్టి, ఆ తర్వాతే ఓటర్లను ఆయా వార్డులకు కేటాయించనున్నారు.

### పాత బీసీ రిజర్వేషన్లే

బీసీ రిజర్వేషన్లను పెంచినవి అమలు చేయడం సాధ్యం కావడం లేదు కాబట్టి కేసీఆర్ హయాంలో జారీ చేసిన జీవో ఆధారంగానే రిజర్వేషన్లు ఇస్తారు. మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో కూడా పట్టు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు, ఈ షెడ్యూల్ విడుదల కావడంతో రాజకీయ పార్టీలన్నీ అప్పుడే క్షేత్రస్థాయిలో ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఓటరు నమోదు, చిరునామాల మార్పులపై అభ్యర్థులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఓటర్ జాబితాలను ప్రకటించిన తర్వాత ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అవుతుంది. ఆ తర్వాత ఎప్పుడైనా షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది.

# మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులకు శుభాకాంక్షల వెల్లువ

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**





నూతన సంవత్సరం సందరరేగా అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులకు పలువురు ప్రముఖులు, వైసిపి నేతలు, కార్యకర్తలు,అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.గురువారం అనపర్తి గంగిరెడ్డి నర్సింగ్ హోమ్ కు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున విచ్చేసి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులకు శాలువా కప్పి, బొకేలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు.అదే విధంగా పలు కార్మిక సంఘాల సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు కొంతమంది బొకే, పూలమాలలు కాకుండా నోట్ పుస్తకాలు అందించారు. నియోజకవర్గ నలుమూలల నుండి భారీగా పార్టీ శ్రేణులు, అభిమానులు తరలి రావడంతో దేవి చౌక్ నుండి గంగిరెడ్డి నర్సింగ్ హోమ్ వరకు రోడ్డు అంతా కోలాహలం నెలకొంది.

# నల్లమిల్లి గృహంలో నూతన సంవత్సర వేడుక సందడి

- జనసందోహంతో కిక్కిరిసిన రామవరం

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి/రామవరం):**





అనపర్తి మండలం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామక ృష?రెడ్డి గ ృహంలో నూతన సంవత్సర వేడుక ఘనంగా జరిగింది.గురువారం నూతన సంవత్సరం పురస్కరించుకుని ఎమ్మెల్యే నల్లమిల్లి రామక ృష?రెడ్డి కి కూటమి నేతలు,పలు శాఖల అధికారులు, సిబ్బంది, పలు సంఘాల నాయకులు, కార్మిక సంఘాల నేతలు శు భాకాంక్షలు తెలిపారు.అనపర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి కూటమి నేతలు, కార్యకర్తలు,నల్లమిల్లి అభిమానులు భారీ ఎత్తున రామవరం చేరుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.శాలువా,గజమాలల తో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.కూటమి నేతలు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, పలు ప్రభుత్వ శాఖల సిబ్బంది రామవరం చేరుకోవడంతో ఆ ప్రాంతమంతా సందడి నెలకొంది.రామవరంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలి రావడంతో జన జాతరను తలపించింది.గ్రామంలోని రోడ్లన్నీ జనంతో కిటకిటలాడాయి.

# రాందేవ్ రావు హాస్పిటల్లో రిలేషన్షిప్ ది ఎసెన్స్ ఆఫ్ లైఫ్ పుస్తకావిష్కరణ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

రాందేవ్ రావు హాస్పిటల్లో జనవరి 1న ప్రముఖ రేఖి గ్రాండ్ మాస్టర్ లక్ష్మీ కమలాకర్ రచించిన రిలేషన్ షిప్స్ ది ఎసెన్స్ ఆఫ్ లైఫ్ పుస్తకాన్ని రాందేవ్ రావు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా. కమలాకర్, ఆసుపత్రి సీఈఓ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్లు, సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ పుస్తకం కనుమరుగవుతున్న మానవ సంబంధాలు అనే అంశం మీద రచించినట్లు తెలిపారు. జీవితం అనేది కేవలం సంఘటనల పరంపర కాదని, అది సంబంధాల ప్రయాణమని స్పష్టంగా వివరిస్తుంది అన్నారు. మన జీవితంలోని ప్రతి సంబంధం తల్లి అనే మొదటి బంధం నుంచి ప్రారంభమై, కుటుంబం, సమాజం, విలువలు, చివరికి దేవుడితో ఉన్న సంబంధం వరకు విస్తరిస్తుందని ఈ పుస్తకం తెలియజేస్తుంది అన్నారు.



నేటి తరం మానవసంబంధాల మేల్కొలుపు అనే ప్రధాన అంశంతో ఆధునిక జీవనశైలి వల్ల సంబంధాల్లో ఏర్పడుతున్న అహంకారం, అపార్థాలు, తప్పుడు నిర?యాలు, సంభాషణ లోపం వంటి సమస్యలను ఈ పుస్తకం సున్నితంగా విశ్లేషిస్తుంది అన్నారు. సంబంధాలను ఎలా విలువైనవిగా మలచుకోవాలి ఎలా కాపాడుకోవాలి ఎలా ముందుకు సాగాలి అనే విషయాలకు మార్గదర్శకత్వం అందిస్తుంది అన్నారు.

ఈ సందరరేగా రచయిత మాట్లాడుతూ, ఈ పుస్తకం సరళమైన హ ృదయానికి చేరువైన భాషలో అన్ని వయస్సుల పాఠకులను ద ృష్టిలో ఉంచుకుని రచించబడిందని తెలిపారు. సంబంధాలు నియంత్రణతో కాదు, నమ్మకం, ఓపిక, సహనం, పరస్పర గౌరవం, మనసు విస్త ృతితోనే నిలబడతాయని ఆమె వివరించారు.

"మానవ సంబంధాలు మన బాధ్యత కాదు - అవి దేవుని బాధ్యత" అన్న ఆలోచన పుస్తకానికి మూల భావమని తెలిపారు.

ఈ పుస్తకంలోని ప్రత్యేకత ఏమిటంటే, రచయిత బంధువులు, స్నేహితులు, వైద్యులు, విద్యావేత్తలు, శ్రేయోభిలాషులు పంచుకున్న అభిప్రాయాలు, కవితలు, ఆలోచనలు ఇందులో చోటు దక్కాయి. సంబంధాలను కొందరు జీవితానికి దారి చూపే వీధి దీపాలుగా, మరికొందరు ఆత్మకు రెక్కలు ఇచ్చే బంధాలుగా, ఇంకొందరు దేవుడిచ్చిన వరాలుగా వరి?ంచారు.

# ముఖ్యమంత్రికి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన సిపిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



నూతన సంవత్సరం సందరాన్నే పురస్కరించుకొని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందరరేగా బండి రమేష్ శాలువాతో సీఎం ని సన్మానించారు. ఈ సంవత్సరం పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా బాగుండాలని పేద ప్రజలకు అన్ని రకాల సేవలు సంక్షేమ పథకాలు అభివ ృద్ధి ఫలాలు అందాలని నేతలు ఆకాంక్షించారు.

# భారత్ సార్వభౌమాదికారాన్ని తక్కువ చేసే యత్నం

**చైనా తీరుపై మండిపడ్డ ఎంపి అసదుద్దీన్**


భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలను తొలగించేందుకు తమ దేశం మధ్యవర్తిత్వం వహించిందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ పేర్కొనడాన్ని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, లోక్సభ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. చైనా చేసిన ఆ వ్యాఖ్యలపై తన సోషల్ మీడియా పోస్టులో స్పందించారు. ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించినట్లు చైనా చెప్పడం అవమానకరమని, ఆ వ్యాఖ్యలకు కేంద్ర సర్కారు గట్టి బదులు ఇవ్వాలని అన్నారు. భారతీయ హుందాతనాన్ని, సార్వభౌమత్వాన్ని చైనా తక్కువ చేసి మాట్లాడడం సరికాదు అన్నారు. ఆపరేషన్ సింధూర్ వేళ ఇండోపాక్ మధ్య తీవ్ర సంక్షోభం నెలకొన్నదని, వాణిజ్య బెదిరింపులతో శాంతి నెలకొల్పినట్లు ట్రంప్ చెప్పారని, ఇప్పుడు చైనా మంత్రి కూడా ఇలాంటి ప్రకటన చేయడం భారత్ను కించపరచడమే అవుతుందని ఓవైసీ అన్నారు. చైనా వ్యాఖ్యలను భారత్ బలమైన రీతిలో వ్యతిరేకించాలన్నారు.

# నేటి సమాజానికి స్ఫూర్తి దాత మారోజు వీరన్న...

- వీరన్న 64వ జయంతి వేడుకలు
- సి పి యు ఎస్ ఐ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న








**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 1**
నేటి సామాజిక ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో.. సామాజిక సమతుల్యం కోసం సామాజిక అవశ్యకత తక్షణమే అవసరమని దీనికి నిదర్శనమే మారోజు వీరన్న ప్రతిపాదించిన కుల- వర్గ సిద్ధాంతమే నని ఇందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సి పి యు ఎస్ ఐ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న పిలుపునిచ్చారు. గురువారం వరంగల్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ జంక్షన్ చింతల్ బ్రిడ్జి వద్దగల ఆవరణలో వీరన్న 64వ జయంతి కార్యక్రమం సిపియు ఎస్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి గడ్డం శరత్ నేత ృత్వంలో నిర్వహించగా.., ముఖ్య అతిథిగా సి పి యు ఎస్ ఐ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న హాజరై మాట్లాడుతూ.. చైనాలో మావో, రష్యాలో లెనిన్, ఏ విధమైన రాజకీయ పరిష్కారం కావాలని అనుకున్నారో.. ఇండియాలో కూడా విప్లవం విజయవంతం కావడానికి ఈ దేశంలోని బహుజన పితామహులైన మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ద ృక్పథం అవసరమని భావించిన మారోజు వీరన్న ఈ దేశానికి దిక్సూచిగా నిలిచి సుదీర్ఘమైన కులవర్గ సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టి (ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ ) ( సిపియుఎస్ఐ ) (బహుజన శ్రామిక విముక్తి, డిబిఎస్వి )సిద్ధాంతాన్ని ప్రజలు, మెజార్టీ బహుజన ప్రజానీకం పునికి పుచ్చుకొని మార్పు కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తంపుల మొగిలి, టిఆర్పి నాయకులు ధర్మపురి రామారావు, దామర కొండ కొమురయ్య, రౌతు శ్రీనివాస్, నేతి వెంకన్న, సోమా రామ్మూర్తి, జాకోబ్, పోగుల కన్నయ్య, ఐతం నాగేష్, యాదెల భరత్, గురుమిళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ న్యూస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 1**
రాజ్ న్యూస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ న్యూస్ కార్యాలయంలో చైర్మన్ లక్ష్మీ రావు సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి న్యూ ఇయర్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సిబ్బందికి, వీక్షకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుంద్ర కుమారస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో సుఖ- సంతోషాలు, శాంతి, సమ ృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే సమాజంలో చైతన్యం తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొంటూ, ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకురావడంలో రాజ్ న్యూస్ పాత్ర అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ న్యూస్ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొని నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

» ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 1**
జర్నలిస్టుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని, తన పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను తన ద ృష్టికి తెస్తే తప్పకుండా వాటిని పరిష్కరిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బ ృందం సచివాలయంలో సియంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది.అలాగే యూనియన్ రూపొందించిన 2026 మీడియా డైరీని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపజేసింది.ఈ సందర్భేలో జర్నలిస్టులకు నూతన సంవత్సర కానుకగా సంక్షేమ పథకాలు అందించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ ముఖ్యమంత్రిని కోరగా.., ఆయన పై విధంగా స్పందించారు.ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ,ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి,జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ,రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, కార్యదర్శులు వి.యాదగిరి,కె.శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం.వెంకట్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కిరణ్ కుమార్, అజిత,చిన్న,మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరి,ఉర్దూ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్ మోహియుద్దీన్,వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరీష్ లు ఉన్నారు.అనంతరం రాష్ట్ర రెవెన్యూ, గ ృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని యూనియన్ ప్రతినిధి బ ృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది.సీఎం కు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని ఆవిష్కరించి గవర్నర్



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 1**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రూపొందించిన 2026 సంవత్సరం మీడియా డైరీని రాష్ట్ర గవర్నర్ జిషు?దేవ్ వర్మ గురువారం హైదరాబాద్ లోని లోక్ భవన్(రాజ్ భవన్)లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఫెడరేషన్ సంఘం గురించి, మీడియా డైరీ గురించి గవర్నర్ కు వివరించారు. మీడియా డైరీని పరిశీలించిన గవర్నర్ జిషు?దేవ్ వర్మ మాట్లాడుతూ.. సమగ్ర సమాచారంతో రూపొందించిన ఈ మీడియా ప్రతి ఒక్కరికి ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. మీడియా డైరీ రూపొందించి ఫెడరేషన్ ప్రతినిధులను గవర్నర్ అభినందించారు. అంతకు ముందు కార్యక్రమంలో పాల్గొన్న మామిడి సోమయ్యతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, నాయకులు పద్మనాభరావు, జె.ఉదయభాస్కర్ రెడ్డి, గోపాల్ తదితరులు గవర్నర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షు తెలిపారు.అనంతరం సచివాలయంలో రాష్ట్ర సమాచార, పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక లు టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ప్రతినిధులు మంత్రికి, స్పెషల్ కమీషనర్ లకు పూల బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎన్.రవి

» కలెక్టర్ ను మర్యాదపూర్వకం గా కలిసిన అదనపు కలెక్టర్



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 1**
హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా నియామకం అయిన నెమరుగొమ్ముల రవి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి నూతన ఆంగ్ల సం. సందర్భే గా శుభాకాంక్షలు తెలియజేశారు. హన్మకొండ అదనపు కలెక్టర్ గా నియామకం అయిన రవి ఇంతకుముందు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆర్డీవోగా విధులు నిర్వహించారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన దురిశెట్టి చంద్రమౌళి, నేతలు



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 1**
ఆంగ్ల నూతన సంవత్సరం (2026) సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని, తన స్వగ ృహంలో గురువారం దురిశెట్టి చంద్రమౌళి (చందు) మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి నూతన సంవత్సర - 2026 శుభాకాంక్షలు తెలియజేశారు. వర్ధన్నపేట ను అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ఈ నూతన సంవత్సరం మరింత వెలుగులు నింపి, సేవా పథంలో కొత్త శిఖరాలను అధిరోహించే శక్తి ఇవ్వాలని మనసూార్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోదా రామక ృష?, నారగని కుమారస్వామి, ఈర్ల చిన్ని, ఫర్నంతిరుపతి రెడ్డి, నల్లేల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అలువాల ఇషాన్ జన్మదిన వేడుకలు



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 1**
హనుమకొండ హంటర్ రోడ్‌లోని డీ కన్వెన్షన్ హాల్లో యువజన కాంగ్రెస్, విద్యార్థి నేత, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వీరాభిమాని అలువాల కార్తీక్ కుమారుడు చి. ఇషాన్ తొలి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నీలిమ దంపతులు కలిసి హాజరయ్యారు. చిన్నారి ఇషాన్‌ను ఆప్యాయంగా ఆశీర్వదించి, ఆయురారోగ్యాలు, దీరౌయుష్ను కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు పవన్, యువజన నాయకులు, విద్యార్థి నాయకులు, పార్టీ శ్రేణులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ జిషు దేవ్ వర్మకు శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ నేతలు



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 1**
సోమాజిగూడ లోని రాజ్ భవన్ వద్ద గవర్నర్ జిషు?దేవ్ వర్మ ను సీనియర్ కాంగ్రెస్ నేతలు మహమ్మద్ సరారేజ్, మజీద్, అహ్మద్ పాషా ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గవర్నర్ ను శాలువాతో సత్కరించి పూల బొకే అందజేశారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

# డిఎంహెచ్ఓ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

» జిల్లా కలెక్టర్ కు తన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డీఎంహెచ్ ఓ అప్పయ్య





**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 1**
ప్రజల ఆరోగ్య సంరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య సూచించారు. గురువారం డీఎంహెచ్వో కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో సబార్డినేట్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర - 2026 శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రోగ్రామ్ అధికారులు సిబ్బంది డి.ఎమ్ హెచ్.ఓ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ డి మదన్మోహన్రావు ,డిటిసి ఓ డాక్టర్ హిమబిందు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రభుదాస్ , డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ రుబీనా, పరిపాలన అధికారి కోలా రాజేష్ డెమో వి అశోక్ రెడ్డి స్టాటిస్టికల్ ఆఫీసర్ జి ప్రసన్నకుమార్ , సూపరింటెండెంట్ వేణుగోపాల్ ,డిపిఓ రుక్మొద్దీన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాగరాజును కలిసిన జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మోహన్ గౌడ్, సర్పంచ్ శివశంకర్ రెడ్డి



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 1**
నూతన సంవత్సరం సందరాన్నీ పురస్కరించుకొని, హనుమకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును వరంగల్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్, నరసింహుల గూడెం సర్పంచ్ శివశంకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, బుక్స్, పెన్స్ అందజేసి, నూతన సంవత్సర -2026 శుభాకాంక్షలు తెలియజేశారు. వర్ధన్నపేట ను అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ఈ నూతన సంవత్సరం మరింత వెలుగులు నింపి, సేవా పథంలో కొత్త శిఖరాలను అధిరోహించే శక్తి ఇవ్వాలని మనసూార్తిగా కోరుకుంటున్నామని మోహన్ గౌడ్, శివ శంకర్ రెడ్డి ఆకాంక్షించారు. వారి వెంట పార్టీ శ్రేణులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

# శ్రీశైలంలో న్యూ ఇయర్ రద్దీ

**తెలుగు వెలుగు శ్రీశైలం,జనవరి1**
శ్రీశైలంమల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. గురువారం వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆర్జిత సేవలు, అభిషేకాలు నిలిపివేశారు. భక్తులకు అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. స్వామివారి దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది.

# భక్తుల రద్దీని బట్టి ఏర్పాట్లు చేయాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- భీమేశ్వర ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే కలిసి పూజలు**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడలో భక్తుల రద్దీని బట్టి ఏర్పాట్లు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భీమేశ్వర ఆలయంలో స్వామివారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే దర్శించుకునేందుకు గురువారం వెళ్లగా, ఆలయ అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్డీఓ రాధాభాయ్ కి అర్చకులు ఆశీర్వచనం గావించి, స్వామి వారి ప్రసాదం అందజేశారు.

**ఏర్పాట్ల పరిశీలన**



సమ్మక్క సారలమ్మ జాతర, మహా శివరాత్రి జాతర నేపథ్యంలో ఆలయంలో తాగు నీటి సరఫరా, ప్రసాదం కౌంటర్ వద్ద ఏర్పాట్లు, పార్కింగ్ ఏరియా, టాయిలెట్లు, షవర్ స్నానాల ఏర్పాట్లను, కోడె మొక్కుల టికెట్ కౌంటర్, వీఐపీ, వీవీఐపీ, ప్రత్యేక దర్శనం క్యూలైన్లు, నీటి సరఫరా ఏర్పాట్లను కాలినడకన తిరుగుతూ ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద నూతన భవనం స్లాబ్ పనులు పూర్తి చేసి, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఇంచార్జి



కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భీమేశ్వర, బద్ది పోచమ్మ ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో ఆర్అండ్ బీ ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు పట్టణ సిఐ వీరప్రసాద్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి

**- స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయ మైన శ్రీ భీమేశ్వర స్వామిని గురువారం రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీమేశ్వరాలయానికి విచ్చేసిన మంత్రికి మొదటగా ప్రభుత్వ



విప్ ఆది శ్రీనివాస్ సాదర స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్ఛారేణల మధ్య పూర?కుంభంతో స్వస్తి పలికారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచన మండపంలో మంత్రికి ఆశీర్వచనం అందించి స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో అభివ ృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# అందరి వాడిని ఆదర్శనీయుడిని అందరి ఆదర్శం తోనే సర్పంచ్ గా గెలిచాను

**- గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన**
**-వెల్దుర్తి గ్రామ సర్పంచ్ ఆదర్శ్**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 1**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్ర గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజల అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ ఆదర్శ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్దుర్తి గ్రామ ప్రజల అందరికీ ఆదర్శంగా ఉంటూ పరిపాలనను గ్రామ ప్రజలతో మమేకంగా కలిమిరుగని ఉదయస్తుడిగా గ్రామ ప్రజల సమస్యల కోసం తాను ఎల్లవేళలా క ృషి చేస్తానని గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ ద ృష్టికి తీసుకువస్తే గ్రామంలోని ఉన్నటువంటి సమస్యలను తీర్చాలని ఉద్దేశంతోనే సర్పంచ్ అభ్యర్థి బరిలో నిలబడి చిరకాల కోరికను గ్రామంలో ఉన్నటువంటి అతి పెద్ద సమస్య కోతుల బెడదను తీర్చానని గ్రామ ప్రజల సుఖశాంతులు కోరుకుంటూ నూతన సంవత్సరంలో అందరం బాగుండాలని ఉద్దేశంతో తాను కోరుకుంటున్నానని గ్రామంలోని చిన్న సమస్యను అతిపెద్ద సమస్యగా చేయకుండా తమ ద ృష్టికి తీసుకువచ్చి తెలిపితే తాను దగ్గర ఉండి ఎటువంటి సమస్యలు అయినా తీర్చగలగే సత్తా నాలో ఉందని వారు తెలియజేశారు తను




సర్పంచ్ గా గెలవక ముందే వెల్దుర్తిలోని కోతుల బెదడా భారీనుండి కాపాడుకున్న మన గ్రామాన్ని ప్రస్తుతం సర్పంచ్ పదవిలో కూడా వెల్దుర్తి గ్రామంలో ఉన్నటువంటి కోతుల బెడదను తీర్చడానికి మునుముందు కూడా క ృషి చేస్తానని ప్రతిపక్ష నాయకులు నేను చేసినటువంటి పనిని చూసిఓర్వలేక ఎక్కడ ఒక నాలుగు ఐదు కోతులు ఉంటే వాటిని ఫోటోలు వీడియోలు తీసి వాట్సఅప్లో వైరల్ చేయడం సమంజసం కాదని గత ప్రభుత్వ పరిపాలన విధంగా కాకుండా సరికొత్త పరిపాలనను స ృష్టిస్తానని గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న తాను ముందుగా ఉండి గ్రామ లోని నీటి మురికి కాలువలు సిసి రోడ్లు గ్రామంలో ఎటువంటి అభివ ృద్ధి పరులకైన తాను చేయడానికి వెనుకంజ వేసే ప్రసక్తి లేదని వెల్దుర్తి గ్రామ ప్రజలు కానీ ప్రతిపక్ష నాయకులు కార్యకర్తలు ఎటువంటి ఇబ్బంది కలువ నివ్వకుండా సమస్యను నేరుగా తమ ద ృష్టికి తీసుకువస్తే సమస్యను సునాశయంగా తాను తీర్చగలనని ఏదో తమ పరపతి కోసం చరవాణి ద్వారా వాట్సఅప్ ఫోటోలు వీడియోలు పెట్టి వైరల్ చేయడంతో మన గ్రామ పరువు ప్రతిష్ట విలువలు లేకుండా పోతాయి అని పత్రికముఖంగా తెలియజేస్తున్నాను మునుముందు రానున్న రోజుల్లో ఎంతటి సమస్యనైనా తాను తీర్చే విధంగానే గ్రామ ప్రజల సమక్షంలోనే సమస్యను తీర్చే విధంగానే తాను ఉంటాను అని యువకుడు వారితో ఏమైతుంది అని మనోభావాన్ని మనసులు పెట్టుకోకుండా చిన్నవాని నైనా చిన్నతనంలో సర్పంచ్ గా గ్రామ ప్రజలు ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేసే విధంగానే తాను అందరికీ అందుబాటులో ఉంటానని మన గ్రామ యోగ యోగక్షేమాలే తన యోగ క్షేమంగా భావించి గ్రామ ప్రజలఅందరి సహకారం తనకు ఉండాలని తెలియజేస్తున్నానని తెలిపారు కొత్త సంవత్సరంలో అందరం కుటుంబ సభ్యులతో సుఖశాంతులతో ఆ భగవంతుని దీవెనల వలన అందరం కలిసికట్టుగా ఉండి గ్రామ అభివ ృద్ధి కోసం క ృషి చేసే విధంగా తనకు సహాయంతో ఉంటే గ్రామ అభివ ృద్ధిని అదో విధంగా చేస్తానని పత్రిక ముఖంగా తెలుపుతున్నానని తెలియజేశారు

# జిల్లా పరిధిలో ఈనెల 31 వరకు పోలీస్ యాక్ట్ అమలు

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
శాంతి భద్రతలను ద ృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (జనవరి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితె తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు,పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్ధంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# ప్రతిష్టాత్మక విద్యా సంస్థ ఢిల్లీ “ఎయిమ్స్”లో..

**- ఎం సి హెచ్ సీటు సాధించిన హుజురాబాద్ విద్యార్థి డా. సాయి ప్రీతం**
**- ఇని సెట్ లో జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు**

హుజురాబాద్ పట్టణానికి చెందిన డా. సాయిప్రీతం ఢిల్లీలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) లో పిజి సీటు (ఎంసిహెచ్ యూరాలజీ) సాధించాడు. స్థానిక పట్టణానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిరంశెట్టి వీరయ్య కుమారుడైన పిల్లల వైద్య నిపుణుడు డా. సి భాస్కర్ - మాధవి దంపతుల కుమారుడే డా. సాయి ప్రీతమ్. సాయిప్రీతం ఎంబిబిఎస్, పీజీలో ఎమ్మెస్ జనరల్ సర్జరీ కూడా ఎయిమ్స్ లోనే పూర్తి చేయడం గమహర్హం. తాజాగా జాతీయ స్థాయిలో జరిగిన ఇని-సెట్ (ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్ కంబైన్డ్ ఎంట్రన్స్



టెస్ట్) రాసిన సాయి ప్రీతమ్ ఎం సీహెచ్ యూరాలజీ విభాగంలో మొదటి ర్యాంకు సాధించడం విశేషం. వైద్య రంగంలో ఎం సి హెచ్ అనేది ప్రతిష్టాత్మకమైన అత్యున్నత పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సు. ఈ కోర్సు పూర్తి చేసిన వైద్యులు సర్జికల్ విభాగాల్లో నిపుణులుగా, పరిశోధనాత్మక వైద్యులుగా ఉంటారు. దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థలో ప్రతిష్మాకమైన కోర్సులో సీటు సాధించిన హుజురాబాద్ వైద్య విద్యార్థి డా. సాయి ప్రీతమ్ ను అందరూ అభినందిస్తున్నారు.

# ఓటర్ల ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటే తప్పక సంప్రదించాలి

## - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట : జనవరి 1**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో రూపొందించిన ఓటర్ జాబితా ముసాయిదాను గురువారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలోని నోటీస్ బోర్డులో అధికారికంగా ప్రచురించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా ఎంతో కీలకమని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకొని తన ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రచురించిన ఓటర్ ముసాయిదాలో పేరు తప్పుగా ఉండటం, చిరునామా లోపాలు, వయస్సు దోషాలు, మరణించిన వారి పేర్లు ఉండటం,



ద్వంద్వ ఓట్లు, కొత్తగా ఓటు హక్కు పొందిన వారి పేర్లు నమోదు కావాల్సిన అంశాలు వంటి ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని లిఖితపూర్వకంగా అర్జీల రూపంలో సమర్పించాలని కమిషనర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఓటర్ సంబంధిత ఎలాంటి సందేహాలు ఉన్నా ప్రజలు నిరభ్యంగా మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించాలని, అధికారుల సహాయంతో సరైన మార్గదర్శనం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. నేటి నుంచి ఈ నెల 4వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అర్జీలు స్వీకరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఓటర్ వివరాలు సరిచూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్య పునాదులను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి ఓటరు తన బాధ్యతను గుర్తించి ఓటర్ జాబితా శుద్ధిపై చురుకుగా పాల్గొనాలని కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ కోరారు. పారదర్శకమైన ఎన్నికల నిర్వహణే రాష్ట్ర ఎన్నికల సంఘం లక్ష్యమని, అందుకు అధికారులు ప్రజల సహకారం అవసరమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, టి.పి.వో శ్రీధర్, టి.పి.ఎస్. రాజ్ కుమార్, టి.పి.బి.వో దీపిక, ఎఈ వికాస్, జే.ఎ.వో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు వాణి, భాస్కర్, శ్రీనివాస్ లతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# భారీగా పెరిగిన ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయలు ధరలు

**న్యూఢిల్లీ,జనవరి1**
విమానాల్లో వినియోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలను ప్రభుత్వరంగ చమురు కంపెనీలు భారీగా తగ్గించాయి. విమానయాన రంగానికి ఊరట కల్పిస్తూ ఏటీఎఫ్ ధరలో 7.3 శాతం మేర కోత పెట్టాయి. అదే సమయంలో కమర్షియల్ సిలిండర్ ధరలను రూ.111 చొప్పున పెంచాయి. నెలవారీ మదింపులో భాగంగా అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా చమురు సంస్థలు ఈ ధరల సవరణ చేపట్టాయి. పెరిగిన ధరలు నేటినుంచే అమల్లోకి రానున్నాయి. ధరల సవరణ తర్వాత దిల్లీలో ఏటీఎఫ్ ధర కిలో లీటరుకు రూ.7,353.75 తగ్గి రూ.92,323.02కి చేరింది. అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లలో వరుసగా మూడుసార్లు ఏటీఎఫ్ ధరలను పెంచుతూ వచ్చాయి. చమురు కంపెనీల తాజా నిర్ణయంతో విమానయాన సంస్థలపై ఆర్థికంగా భారం తగ్గనుంది. విమానాలు నడిపేందుకు అయ్యే మొత్తం ఖర్చులో ఏటీఎఫ్‌దే 40 శాతం వాటా. స్థానిక ట్యాక్సుల కారణంగా ఏటీఎఫ్ ధర దేశంలోని ఒక్కో నగరంలో ఒక్కోలా ఉంటుంది. మరోవైపు 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధరను చమురు కంపెనీలు రూ.111 చొప్పున పెంచాయి. తాజా నిర్ణయంతో దిల్లీలో కమర్షియల్ సిలిండర్ ధర రూ.1,691.50కి చేరింది. గత రెండు నెలలుగా ఈ ధరలను చమురు కంపెనీలు తగ్గించుకుంటూ వచ్చాయి. ధరల పెంపు నిర్ణయంతో హోటళ్లు, రెస్టరంట్లపై భారం పడనుంది. అదే సమయంలో ఇంట్లో వాడే ఎల్‌పీజీ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు. చివరిసారిగా 2025 ఏప్రిల్‌లో రూ.50 చొప్పున పెంచాయి. అంతర్జాతీయ ధరలు, రూపాయి మారకం విలువ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఐఓసీ, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం ఏటీఎఫ్, ఎల్‌పీజీ ధరలను ప్రతినెలా ఒకటో తేదీన సవరిస్తుంటాయి.

# వేదం ఉన్నత పాఠశాలలో 2026 క్యాలెండర్ ఆవిష్కరణ.

**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 1**
రాంనగరంలోని వేదం ఉన్నత పాఠశాలలో 2026 సంవత్సరం క్యాలెండర్ ను పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ , ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కొత్త సంవత్సరం అంటే క్యాలెండర్ మాత్రమే మారడం కాదని మనలో మనము మార్పు చేసుకుంటూ మనల్ని ఒక ఉన్నత స్థాయిలో ఉంచే విధంగా ప్రతి సంవత్సరం కొన్ని ప్రణాళికలు నిర?యించుకోవాలని సూచించారు. అందులో భాగంగానే మనం కొత్తది నేర్చుకుంటూ మనల్ని మనం అప్డేట్ అవ్వాలని మనకు ఎవరైనా సహాయం






చేసిన వాళ్లకి క ృతజ్ఞతతో ఉండాలని ముఖ్యంగా డిజిటల్ డిటక్స్ అయి ఉండాలని అంటే సామాజిక మాధ్యమాల్లో సోషల్ మీడియాలో అనునిత్యం కాలం గడపకుండా కొంచెం వాటికి దూరంగా ఉంటూ సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొంటూ మన జీవితంలో ఒక క్యాలెండర్ ఇయర్ గుర్తుండిపోయేలా మనం మెదలాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు క్యాలెండర్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

# ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 1**
నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ లోని సెక్రటరేట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కరీంనగర్ కు సంబంధించి పలు అంశాలను ఈ సందర్భంగా సుడా చైర్మన్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 01:**
నూతన సంవత్సర సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రతి డివిజన్ లో కేకులు కట్ చేస్తూ వ్యాపారస్తులకు,



విద్యార్థులకు, యువకులకు, మహిళలకు, మేధావులకు, గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత ప్రజలకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా స్థానిక 39వ డివిజన్ శివాజీ నగర్ రీగల్ సుమార్ట్ వద్ద కేక్ కట్ చేసి అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రభుత్వం నుండి అనేక నిధులు తీసుకువస్తూ ఈ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దుతూ రూ.1000 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని వారికి ఈ ప్రాంత ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని కృపతో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, దీటి బాలరాజు, ముస్తఫా, గట్ల రమేష్, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, నాయిని ఓదెలు యాదవ్, ఉమా సాంబమూర్తి, చుక్కల శ్రీనివాస్, సౌమ్య రైస్ డిపో శ్రీనివాస్, యాకూబ్, శివ, విజయ్, గుడి కందుల రవి, సమ్మెట స్వప్న, రమేష్, తోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌టిపిసిలో నూతన సంవత్సర వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), జనవరి 1:**
రామగుండం ఎన్టీపీసీలో 2026 నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సామంత ఉద్యోగులు, అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ.. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంస్థాగత శ్రేష'త కోసం వారి సామూహిక ప్రయత్నాలను, నిబద్ధతను ప్రశంసించారు. ఈ నూతన సంవత్సరం రామగుండం ఎన్టీపీసీ నిరంతర విజయాలను తీసుకు వస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఎకనామిక్స్ అసోసియేషన్ లో కేయూ ఆచార్య సురేష్ లాల్

**తెలుగు వెలుగు-హనుమకొండ:**
ప్రతిష్టాత్మక ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ జాతీయ స్థాయి జాయింట్ సెక్రెటరీ గా ఆచార్య సురేష్ లాల్ కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగాధిపతి పాలకమండలి సభ్యులు ఆచార్య సురేష్ లాల్ తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని వేల్స్ యూనివర్సిటీలో డిసెంబర్ 27 నుండి 29 వరకు జరిగిన ఇండియన్



ఎకనామిక్ అసోసియేషన్ 108వ వార్షికోత్సవ సమావేశంలో జాతీయస్థాయిలో జాయింట్ సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగింది. పూలే ఆశయ సాధన సమితి (పాస్ ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఈ పదవి పొందిన మొదటి వ్యక్తిగా ఆచార్య సురేష్ లాల్ నియామకం గర్వకారణమని జర్నలిజం, ఎడ్యుకేషన్ విభాగ అధ్యాపకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య సురేష్ లాల్ మాట్లాడుతూ 100 సంవత్సరాల పైగా చరిత్ర కలిగిన ఈ అసోసియేషన్ లో డాక్టర్ మన్మోహన్ సింగ్, ఆచార్య అమర్త్య కుమార్ సేన్, రంగరాజన్ వంటి ప్రముఖులు ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను సాధించేందుకు ఆర్థిక వ్యవస్థ లో పాలసీలను రూపొందించడానికి ఈ అసోసియేషన్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డా. నల్లాని శ్రీనివాస్, డా. బ్రహ్మం డా. వంగాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో విషాదం

**–హైదరాబాద్‌లో బిర్యానీ తిని ఒకరు మృతి**

**తెలుగు వెలుగు హైదరాబాద్,జనవరి1**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 31 రాత్రి న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ గ్రాండ్‌గా జరుపుకున్నారు. పబ్బులు, క్లబ్బులు, ఫామ్ హౌస్, రిసార్ట్స్ కొంతమంది సొంత రూముల్లో న్యూ ఇయర్ సంబరాలు చేసుకున్నారు. కొత్త ఏడాదిలో కొన్నిచోట్ల విషాదాలు చోటు చేసుకున్నాయి. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా బిర్యానీ తిని ఒకరు మృతి చెందగా, 15 మంది తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషాద ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానినగర్‌లో జరిగింది. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా 17 మంది మద్యం సేవించి చిల్ అయ్యారు. బిర్యానీ తిన్న పాండు(53) అస్వస్థతకు గురై చనిపోయాడు. మరో 15 మంది అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. వాళ్లందరినీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తు న్నారు. ఇదిలా ఉంటే.. హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అనుమానితులను తనిఖీలు చేశారు. ఈ క్రమంలోనే నార్సింగ్‌లో డ్రగ్స్‌తో ఇద్దరు యువకులు పట్టుబడ్డారు. రాజమండ్రికి చెందిన శ్రీనివాస్ కళ్యాణ్, గోవాకు చెందిన విజయ్ డ్రగ్స్ తీసుకున్నారని,వారిని టెస్ట్ చేయగా పాజిటీవ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం

**– పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**
**– 'అరైవ్-అలైవ్' ట్రాఫిక్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 01:**
రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన 'అరైవ్%--%అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న కీలక చర్యగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. జనవరి 1 నుంచి జనవరి 31 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా, రోడ్డు భద్రతపై రూపొందించిన 'అరైవ్%--%అలైవ్' పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయంలో పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్,సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే



రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 'అరైవ్%--%అలైవ్' కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, అతివేగం, సిగ్నల్ జంపింగ్, మద్యం తాగి వాహనం నడపడం, మైనర్ డ్రైవింగ్ చేయరాదనే విషయాలను స్పష్టంగా తెలియజేస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనాలను స్వాధీనం చేసుకోవడం, రాత్రి సమయంలో రోడ్డు ఇరువైపులా వాహనాలు నిలిపివేయకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. చలికాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రహదారులు, ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు, జంతువులు, ట్రాఫిక్ సిగ్నల్స్ స్పష్టంగా కనిపించవని తెలిపారు. ఈ పరిస్థితుల్లో అతివేగం, ఓవర్‌టేకింగ్‌కు పాల్పడకుండా జాగ్రత్త వహించాలని, తప్పనిసరిగా లో-బీమ్ హెడ్‌లైట్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. వాహనాల మధ్య సురక్షిత దూరాన్ని పాటించాలని, అకస్మాత్తుగా బ్రేకులు వేయకూడదని, లేన్ మార్చడంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అకస్మాత్తుగా బ్రేకులు వేయడం వలన వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నిర్దిష్ట వేగంతో వాహనాలు నడపడం ద్వారా స్కిడింగ్‌ను నివారించవచ్చని చెప్పారు. తెలంగాణ పోలీస్ శాఖ సూచనలను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించి, తమ ప్రయాణాన్ని సురక్షితంగా, విజయవంతంగా ముగించాలని సీపీ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు తలపెట్టిన ప్రతి పని విజయం సాధించాలి

**– తెలంగాణ రాష్ట్ర ప్రజల కుటుంబాల సభ్యులు సుఖశాంతులతో ఉండాలి**
**–శివంపేట సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 1**
మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ శివంపేట మండలం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా తెలుగు వెలుగు ప్రతినిధులతో చరవాణి ద్వారా మాట్లాడుతూ గత సంవత్సరం 2025 సంవత్సరానికి వీడ్కోలు తిరుపతూ ప్రస్తుత సమాచారం 2026 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఈ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ వారి జీవితాల తరుణాలను మార్చుకొని అందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ 2026 సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నామని ఆయన తెలియజేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సజావుగా ఈ సంవత్సరం సాగాలని అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చినటువంటి వాగ్దానాలను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తీర్చే విధంగానే కాంగ్రెస్ పరిపాలన సాగిస్తున్నారని ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి పరిపాలనను జీవించుకోలేని ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడమే విధిగా పెట్టుకొని ఆరోపణలు చేయడమే తప్ప ఏమి చేయలేని అయోమయ పరిస్థితిలో ప్రత్యర్థి నాయకులు ఉన్నారని ఎవరు ఎన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేసిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఆలోచనలతో తెలంగాణ రాష్ట్ర ప్రజల యోగ క్షేమమే కర్తవ్యం తాను అభివృద్ధి దిశలో వెళ్లే ప్రయత్నం చేయడం జరుగుతుందని మొన్నటికి మొన్న అసెంబ్లీ సభ కు వచ్చి వచ్చినట్లుగా బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మెరుపు తీగల వచ్చి వెళ్లారు అంటే గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రని ఎంతదోచుకున్నారో తెలంగాణ రాష్ట్ర ప్రజలకే కాదు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కూడా అర్థం అయిందని కేవలం తన పదవిని కాపాడుకోవడం కోసమే ఇలా వచ్చి అలా వెళ్ళాడే తప్ప అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి పరిపాలనను చూసి పూర్వ లేకనే తాను వెళ్ళాడు తన పదవిని కాపాడుకోవడానికి వచ్చాడని బి ఆర్ ఎస్ పార్టీ అధినేతనే అలా ఉన్నాడు అంటే బీఆర్ఎస్ పార్టీ మిగతా నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేలు ఎలా ఉన్నారు అనేది చెంపపెట్టుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అర్థం అయ్యిందని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా నాశనం అయ్యే రోజులు దగ్గర పడ్డాయి అని ఆయన జోష్యం చెప్పారు స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులను ముందుకు పెట్టి తమ పరిపాలన గురించి ఎంతో గొప్పగా చెప్పుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ సిగ్గుచేటు అని ఆయన ఎద్దేవ చేశారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పరిపాలన సజావుగా ఐదు సంవత్సరాలు పరిపాలన లో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ అని ఆయన తెలియజేశారు రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విధంగానే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరం ఎంతో సహకరిస్తామని రానున్న మున్సిపాలిటీ జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరోసారి సత్తా చూపిస్తామని బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు అందరూ వారి గ్రామాల అభివృద్ధి చేయలేని స్థితిలో అందరూ కాంగ్రెస్ పార్టీలోనే చేరడం ఖాయమని ఆయన తెలియజేశారు స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన ప్రతి ఒక్క సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరితేనే తమ గ్రామాలు అభివృద్ధి చెందాయని ఉద్దేశంతోనే స్వఛ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమని ఆయన తెలియజేశారు

# రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

**– రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**– రోడ్డు భద్రతా మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ**

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన భద్రతా నియమాల పోస్టర్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ విద్యార్థుల నుంచి వాహనదారుల వరకూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు.




ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కార్ల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని పిలుపు ఇచ్చారు. ఓవర్ లోడుతో వాహనాలు వెళ్లకూడదని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో తరలించవద్దని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై అందరికీ అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు వ్యాస, డ్రాయింగ్ పోటీలు నిర్వహించాలని, వివిధ వాహనదారులతో ర్యాలీలు తీయించాలని ఆదేశించారు. రోడ్డు పై వెళ్లే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. రోడ్లపై బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, వాటి నివారణకు ఆర్ అండ్ బీ శాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి డ్రైవింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదకర మూలమలుపుల వద్ద సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఎంవీఐ వంశీధర్, పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్, ఏఎంవీఐలు రజనీదేవి, పృథ్వీరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.


# టీఎన్జీవోల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు .

## అధికారులకు ఉద్యోగుల శుభాకాంక్షలు

**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 1**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని టి.ఎన్.జీవోల భవనంలో ఉద్యోగులందరూ కలిసి కేక్ కట్ చేసి పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, స్వీట్లు తినిపించుకుని ఆత్మీయంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానంతరం ఉద్యోగ సంఘాల నాయకులు మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్ (ఏసీఎల్‌బి) అశ్విని తానాజీ వాకిడే ఐ ఏ స్ , ఆర్డీఓ మహేష్ , ఏవో గడ్డం సుధాకర్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, మంచి భవిష్యత్తు కలగాలని ఆకాంక్షిస్తూ, అధికారుల



ఆశీస్సులు చిరు ఉద్యోగులపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగం లక్ష్మణరావు, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హరేమేందర్ సింగ్, గంగారపు రమేష్, ఒంటెల రవీందర్ రెడ్డి, నల్ల వెంకటరెడ్డి, విజయ్ రాజేష్, భరద్వాజ్, వాస్తవి గౌడ్, శ్రీమాన్ రెడ్డి, ఇద్రుమల్ల శారద, సబిత, సునీత, హరిప్రియ, శైలజ, స్వర?లత, సుస్మిత, మన్మిట్, రాజేశ్వరరావు, అక్బర్,



అస్గర్, శంషాద్దీన్ తదితరులు పాల్గొన్నారు.అలాగే నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష%--%కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్ టీఎన్జీవో నాయకులు కామ సతీష్, గిరిధర్ రావు, , పట్టం శ్రీనివాస్, బోనాల రవి, నారాయణ, జీవన్ రెడ్డి, సాయి సహా వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొని పరస్పరం అలైబలై తీసుకుంటూ ఆత్మీయతను పంచుకున్నారు.

# రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**– హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు**



**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ :జనవరి 1**
రహదారులపై నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా తెలుసుకొని వాటిని ఆచరణలో పెట్టాలని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు పిలుపునిచ్చారు. హుజురాబాద్ లారీ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలపై విస్త ృత అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారి భద్రత అనేది ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, వాహనం నడిపే ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు. రోడ్లపై వాహనాలు నడిపేటప్పుడు క్షణిక నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకమవుతుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలను లెక్కచేయకపోవడం, అతివేగంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వంటి కారణాల వల్లే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు ఇంటి నుంచి బయటకు వెళ్లే సమయంలో తమ కోసం కుటుంబ సభ్యులు, పిల్లలు, తల్లిదండ్రులు, భార్యాభర్తలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తుంటారన్న విషయాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోతే ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక, మానసిక కష్టాల్లో పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక చిన్న తప్పిదం వల్ల ఒక కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి వస్తుందని తెలిపారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడాన్ని అలవాటు చేసుకోవాలని, కార్లు, జీపులు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని సూచించారు. హెల్మెట్, సీటు బెల్టు అనేవి కేవలం నిబంధనల కోసం కాకుండా మన ప్రాణాలను కాపాడే రక్షణ కవచాలని వివరించారు. అతివేగం వల్ల సమయం ఆదా అవుతుందనుకోవడం భ్రమ మాత్రమేనని, వేగం వల్ల ప్రాణ నష్టం జరిగితే ఆ నష్టాన్ని ఏదీ భర్తీ చేయలేదని అన్నారు.

మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, తాగి డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం కూడా ప్రాణాలకు ముప్పేనని హెచ్చరించారు. క్షణం పాటు దృష్టి మళ్లినా ప్రమాదం సంభవించవచ్చని చెప్పారు. ముఖ్యంగా యువత ఈ విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ సంకేతాలు, రోడ్డు నియమాలను గౌరవించాలని, ఇతరులకు ఇబ్బంది కలగకుండా క్రమశిక్షణతో వాహనాలు నడపాలని సూచించారు. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు ఎదుర్కొంటున్న బాధలను ప్రతి ఒక్కరూ ఆలోచించాలని అన్నారు.

ఈ రహదారి భద్రత అవగాహన కార్యక్రమం ప్రధాన ఉద్దేశం ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించడమేనని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు, అవగాహన సమావేశాల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తామని చెప్పారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసే ఆటోలు, జీపులు, ఇతర ప్రైవేటు రవాణా వాహనాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని హెచ్చరించారు.

ప్రమాదాలను ఎలా నివారించాలి, వాహనాలు ఎలా సురక్షితంగా నడపాలి, అతివేగం వల్ల వచ్చే దుష్పరిణామాలు ఏమిటి, ప్రమాదం జరిగితే ఆ తర్వాత కుటుంబ పరిస్థితి ఎలా ఉంటుందన్న అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు నిరంతరం వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భవిష్యత్తులో మరింత పర్యవేక్షణ పెంచి ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం చాలా వరకు ఉండదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు తన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా బాధ్యత వహించాలని సూచించారు.

ప్రధాన సూచనలు:
హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.
సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలి.
మొబైల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయకూడదు.
మద్యం తాగి వాహనం నడపకూడదు.
అతివేగాన్ని తగ్గించాలి.
ట్రాఫిక్ నియమాలు, సంకేతాలను తప్పనిసరిగా పాటించాలి.

ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డు బుర్ర సురేష్‌తో పాటు లారీ అసోసియేషన్ ఓనర్లు, డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని రహదారి భద్రతపై అవగాహన పొందారు.

# జమ్మికుంట మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం

**– అభివ ృద్ధి అంటే ఈటల రాజేందర్ – శూన్య పాలన అంటే కౌశిక్ రెడ్డి**
**– జమ్మికుంటలో కాంగ్రెస్ పాలనపై బీజేపీ నేతల అగ్నిపర్వతం**





**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 1**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం రణరంగంగా మారింది

జమ్మికుంట పట్టణ ప్రజల సహనానికి హద్దులు దాటిపోయాయని, ఇక మాటలు కాదు.. చేతలు కావాలని, అభివ ృద్ధి లేని పాలనకు చెక్ పెట్టే సమయం వచ్చిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు తీవ్ర స్వరంతో హెచ్చరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట మున్సిపాలిటీపై భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని, అందుకు ప్రతి కార్యకర్త యుద్ధ సైనికుడిలా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈరోజు జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి భవన్‌లో నిర్వహించిన బీజేపీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం రాజకీయ వేడితో ఉప్పొంగిపోయింది. పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం సాధారణ సమావేశం కాదు%ూ% ఇది కాంగ్రెస్ వైఫల్యాలపై బహిరంగ ఆరోపణల సభగా, జమ్మికుంట అభివ ృద్ధి పోరాటానికి నాందిగా మారింది.

ఈ సమావేశంలో పాల్గొన్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట మాజీ సర్పంచ్ ఏర్రంరాజు సురేందర్ రాజు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ప్రభుత్వంపై, స్థానిక ఎమ్మెల్యేపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

నాయకులు మాట్లాడుతూ..

"కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశాన్ని ప్రపంచ పటంలో ముందుకు తీసుకెళ్తుంటే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజలను మోసం చేస్తూ కాలం గడుపుతోంది. పథకాలు లేవు, అభివ ృద్ధి లేదు, ద ృష్టి లేదు.. ఉన్నదల్లా రాజకీయ డ్రామా మాత్రమే" అంటూ మండిపడ్డారు.

హుజురాబాద్ నియోజకవర్గం విషయానికి వస్తే ఈటల రాజేందర్ పేరు చెబితే అభివ ృద్ధి గుర్తొస్తుందని, రోడ్లు, నీళ్లు, మౌలిక వసతులు అన్నీ ఆయన పాలనలోనే వచ్చాయని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఈటల వెళ్లిపోయిన తర్వాత కూడా ఆయన చేసిన పనులే మాట్లాడుతున్నాయంటే అది ఆయన పాలనకు నిదర్శనమని అన్నారు.

అయితే కాంగ్రెస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేరు చెబితే ప్రజలకు గుర్తొచ్చేది ఏమిటని ప్రశ్నించారు.

"గెలిచిన రోజు సెంటిమెంట్%ూ% గెలిచిన తర్వాత సైలెన్స్%ూ% ఇదేనా ప్రజాసేవ?" అంటూ తీవ్ర విమర్శలు చేశారు. రెండు సంవత్సరాలుగా ఎమ్మెల్యే కార్యాలయం ప్రజలకు అందుబాటులో లేకుండా మూసివున్నట్లుగా ఉందని, ప్రజల సమస్యలు అడిగే ధైర్యం కూడా కాంగ్రెస్ నాయకులకు లేదని మండిపడ్డారు.

గత ఎన్నికల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టి, సెంటిమెంట్‌ను ఆయుధంగా మార్చుకుని గెలిచారని, కానీ గెలిచిన తర్వాత ప్రజలను పూర్తిగా విస్మరించారని బీజేపీ నాయకులు ఆరోపించారు. "ఒక్క అభివ ృద్ధి పని చూపించండి..ఒక్క వాగ్దానం నెరవేర్చిన దాఖలా చూపించండి" అంటూ కాంగ్రెస్ నాయకులను సవాల్ చేశారు.

రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో జమ్మికుంట మున్సిపాలిటీకి ఏమి ఒరిగిందని ప్రశ్నించారు. డ్రైనేజీలు అలాగే ఉన్నాయి, రోడ్లు అలాగే ఉన్నాయి, మౌలిక వసతులు మరింత దయనీయంగా మారాయని ఆరోపించారు. ఇది పాలన కాదు.. ప్రజలపై చేసిన అన్యాయమని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు ఇక జమ్మికుంట ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని బీజేపీ నాయకులు తేల్చిచెప్పారు. ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలకు కాలం చెల్లిందని, అభివ ృద్ధి రాజకీయాలకే జమ్మికుంట ప్రజలు పట్టం కడతారని అన్నారు.

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు ప్రజల మధ్యకు వెళ్లి ఈటల రాజేందర్ చేసిన అభివ ృద్ధిని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమాన్ని వివరించి ఓట్లు అడుగుతామని స్పష్టం చేశారు. మాటలతో కాదు%ూ% పనులతోనే ఓట్లు అడుగుతామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో జమ్మికుంట మున్సిపాలిటీని అభివ ృద్ధి గాడిలో పెట్టడం బీజేపీ బాధ్యతగా తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర నిధులను పూర్తిగా తెచ్చి పట్టణాన్ని అభివ ృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

చివరిగా నాయకులు మాట్లాడుతూ..

"ఇది సాధారణ ఎన్నిక కాదు.. జమ్మికుంట భవిష్యత్తు కోసం జరుగుతున్న పోరాటం. విజ్ఞులైన జమ్మికుంట ప్రజలు అభివ ృద్ధి వైపు నిలబడి బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే జమ్మికుంటకు స్వర?యుగం ఖాయం" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ హుజూరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, మహిళా మోర్చ జిల్లా అధికార ప్రతినిధి రమా రెడ్డి, పల్లపు రవి, కొమ్ము అశోక్, నసీరుద్దీన్, పోడేటి అనిల్, ఇటుకల సరూప, గర్రెపల్లి నిరుపా రాణి, మోతె స్వామి, కేశ స్వరూప, పత్తి జనార్దన్ రెడ్డి, సట్ల సునీల్, బైరి సత్యం, గండికోట సమ్మయ్య, బల్సుకురి రాజేష్, ఊడుగుల మహేందర్, శనిగరపు రవి, గుర్రం పరశురాం, గట్టు రాకేష్, కడెం సతీష్, అహ్మద్ పాషా, పుల్లూరు ప్రశాంత్, పసునూటి శివ, లల్లూ, కొండపర్తి ప్రవీణ్, ముకుంద సుధాకర్, యాంసాని సమ్మయ్య, ఎర్ర వెంకటేష్, రావుల మైపాల్, అప్పల రవీందర్, పోలు వెంకటేష్, మంతిని అశోక్, మేడిపల్లి కుమార్, కవంపల్లి రాజేందర్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని నినాదాలతో సభను హోరెత్తించారు.

# ఆమె చూపు సజీవం..!

**– విషాదంలో కూడా చాటుకున్న మానవత్వం**
**– లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆమె నేత్రాలు దానం**
**– స్ఫూర్తిగా నిలిచిన కుటుంబం**
**– అభినందించిన లయన్స్ క్లబ్, సదాశయ ఫౌండేషన్**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 01:**
గోదావరిఖని స్వతంత్ర చౌక్‌లో నివాసం ఉంటున్న సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యుడు, ప్రముఖ వ్యాపారవేత్త బుర్ర రమణయ్య భార్య కౌసల్య (64) గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మ ృతి చెందారు. ఈ విషాదంలోనూ మానవత్వానికి అద్దం పట్టారు వారి కుటుంబ సభ్యులు. భార్యను కోల్పోయిన దుఃఖంలోనూ మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించాలనే మహత్తర నిర?యం తీసుకుని, కౌసల్య కార్నియాలను దానం చేసేందుకు భర్త రమణయ్యతో పాటు కుమారులు శ్రీకాంత్, బాలాజీ, కుమార్తెలు శ్రీలక్ష్మీ, లావణ్య ముందుకు వచ్చారు. రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కౌసల్య కార్నియాలను సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ కు తరలించారు. నేత్రదాత కుటుంబాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, కోశాధికారి రాజేంద్రకుమార్, రీజియన్ ఛైర్మెన్ కజాంపురం రాజేందర్, జీఎంటీ బంక రామస్వామి, పిడిజి ముద్దసాని ప్రమోద్‌కుమార్ రెడ్డి,



జోన్ ఛైర్మెన్ పి. మల్లికార్జున్, సీనియర్ లయన్స్ సభ్యులు గంగాధర్, తిలక్ చక్రవర్తి, బీసీగోపాల్ త్రివేది, అన్నపూర? త్రివేది, పెషాలి చక్రవర్తి, ఆకుతోట సత్యనారాయణ, రంగమ్మ తదితరులు అభినందించారు. నేత్రదాతకు జోహార్లు అర్పించారు. అలాగే సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామక ృషా?రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, వాసు తదితరులు వారి ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబానికి సానుభూతిని తెలిపారు. కార్నియాలు దానం చేసిన కుటుంబం స్ఫూర్తిగా నిలిచిందని కొనియాడారు.

# ప్రజలకు న్యూ ఇయర్ విషెస్ చెప్పిన చంద్రబాబు

రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రప్రజలకు 2026 సంవత్సరంలో రెట్టింపు సంతోషం, సంక్షేమం, అభివృద్ధి అందిస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యం చేరుకోవడంలో ఈ ఏడాది మరెన్నో అడుగులు పడాలని ఆకాంక్షించారు. 2025లో కూటమి ప్రభుత్వ పాలన మరిచిపోలేని విజయాల్ని అందించిందన్నారు. ఎన్నో మైలురాళ్లను చేరుకుందని.. అనేక సంక్షేమ, అభివృద్ధి పనులకు నాంది పలికిందని గుర్తు చేశారు. ఇది ఒక సంవత్సరం కాదు.. నాటి విధ్వంసం నుంచి రాష్టాన్ని వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపు అని అభివర్ణించారు. ఎన్నో సంక్షోభాలు, సమస్యలు, సవాళ్లను అధిగమించా మని చెప్పారు. 2026లోనూ ఇదే స్ఫూర్తి కొనసాగనుందన్నారు. ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని చెప్పారు.మరోవైపు సన్ రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్‌లో 2026లో తొలి సూర్యోదయం అరకు లోయ నుంచి అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. అరకు లోయలో సూర్యోదయం వీడియోలు సీఎం చంద్రబాబు నాయుడు పోస్ట్ చేశారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిబద్ధులైన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, వారి నేతృత్వంలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న మంత్రివర్గ సహచరులకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాసన మండలి ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్, శాసన సభాపతి, ఉప సభాపతి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా అందరం సమష్టిగా అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలన రథం సక్రమ మార్గంలో పరుగులు తీయడంలో భాగస్వాములైన చీఫ్ సెక్రటరీ, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు, ముఖ్యకార్యదర్శులు, హెచ్ ఓ డీలు, జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, ఇతర ఐఏఎస్ అధికారులు, రాష్ట్ర సచివాలయ అధికారులు, ఉద్యోగులు, జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మేలు చేస్తూ, ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి అందరూ మరింత అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని ఆయన ఆకాంక్షించారు. ఇటీవల ప్రమోషన్లు పొందిన ఐఏఎస్ అధికారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ చేతుల మీదుగా టిడబ్ల్యూజేఎఫ్ 2026 నూతన సంవత్సర మీడియా డైరీ ఘన ఆవిష్కరణ



**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్ జనవరి 1**
హైదరాబాద్, నూతన సంవత్సర సందర్భంగా:నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాయకులు రాష్ట్ర సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా జర్నలిస్టుల వ ృత్తి అవసరాలను, రోజువారీ వార్తా సేకరణకు ఉపయోగపడే సమాచారాన్ని ద ృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా రూపొందించిన టిడబ్ల్యూజేఎఫ్ 2026 నూతన సంవత్సర మీడియా డైరీని కమిషనర్ సిహెచ్ ప్రియాంక చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.

ఈ డైరీలో ప్రభుత్వ శాఖల వివరాలు, ముఖ్యమైన అధికారుల సంప్రదింపు సమాచారం, ప్రజాప్రతినిధుల వివరాలు, మీడియా రంగానికి సంబంధించిన మార్గదర్శకాలు, ముఖ్యమైన తేదీలు, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించే అంశాలను సమగ్రంగా పొందుపరిచినట్లు టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్న జర్నలిస్టులకు ఇది ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని, వ ృత్తి నిర్వహణలో ఈ డైరీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక మాట్లాడుతూ, సమాజానికి నిజమైన, నిష్పక్షపాత సమాచారాన్ని ప్రజలకు అందించడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడంలో, ప్రభుత్వ విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించడంలో మీడియా వంతు బాధ్యత ఎంతో గొప్పదని ప్రశంసించారు. జర్నలిజం రంగంలో నైతిక విలువలు, బాధ్యతాయుతమైన వార్తా ప్రసారం అవసరమని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకరిస్తుందని, వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల ఐక్యత, హక్కుల పరిరక్షణే టిడబ్ల్యూజేఎఫ్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జర్నలిస్టుల వ ృత్తి జీవితానికి దోహదపడేలా ప్రతి సంవత్సరం మీడియా డైరీని రూపొందిస్తున్నామని, 2026 డైరీని మరింత సమాచారభరితంగా రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వం, సమాచార శాఖతో సమన్వయం చేసుకుంటూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం క ృషి చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు పి ఆనందం, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, వల్లాల జగన్, కుడుతాడి బాపురావు పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల వ ృత్తి పరమైన సమస్యలు, సంక్షేమ అంశాలపై టిడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటం చేస్తోందని, రాబోయే రోజుల్లో కూడా జర్నలిస్టుల హక్కుల కోసం గట్టిగా నిలబడతామని వారు తెలిపారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు పద్మనాభరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

మొత్తంగా టిడబ్ల్యూజేఎఫ్ 2026 నూతన సంవత్సర మీడియా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం స్నేహపూర్వక, ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ డైరీ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఒక విశ్వసనీయ సహాయక సాధనంగా నిలుస్తుందని, జర్నలిజం రంగానికి మరింత బలం చేకూరుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
శుక్రవారం జనవరి 2, 2026

# అర్ధరాత్రి నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కమిషనరేట్ పరిధిలో 1198 మందిపై కేసు

తాడాలేకుండా పటాకులు కాల్చి, స్వీట్లు పంచి 2026 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. ఆట, పాటలతో హోరెత్తించారు. ఇళ్లు, కాలనీ అంతాటా సందడి చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా నగరంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. బుధవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు తనిఖీలు చేపట్టారు. కాగా, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1198 మందిపై కేసు నమోదు చేశారు.నిరంతర నిఘా, క్షేత్రస్థాయి సమన్వయంతో అమలు చేసిన భద్రతా చర్యల ఫలితంగా నూతన సవత్సర వేడుకలు సజావుగా సాగాయి.

# సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పటిష్ట చర్యలు

**- ట్రాఫిక్ పోలీసుల విస్తృత ఏర్పాట్లు**
**- పలువురిపై కేసులు నమోదు**

సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 2026నూతన సంవత్సర వేడుకలుఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఇన్సిడెంట్ ఫ్రీ/యాక్సిడెంట్ ఫ్రీ గా ప్రశాంతంగా ముగిశాయి. సైబరాబాద్ పోలీసుల ముందస్తు పకడ్బందీ ప్రణాళికలు, నిరంతర నిఘా, క్షేత్రస్థాయి సమన్వయంతో అమలు చేసిన భద్రతా చర్యల ఫలితంగా నూతన సవత్సర వేడుకలు సజావుగా సాగాయి. డిసెంబర్ 31 న్యూ ఇయర్ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ యం. రమేష్ తన కార్యాలయం నుంచే అత్యున్నత స్థాయిలో నేరుగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులకు ఎప్పటికప్పుడు తగు ఆదేశాలు జారీ చేశారు. సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) డాక్టర్ గజరావు భూపాల్,లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన డీసీపీలు రాత్రంతా క్షేత్రస్థాయిలోనే ఉండి విధులు నిర్వర్తించారు. ట్రాఫిక్ సజావుగా సాగడం, నిబంధనల కట్టుదిట్టమైన అమలు, ప్రజలు సురక్షితంగా వేడుకలు జరుపుకునేలా విస్తృత చర్యలు చేపట్టారు.రోడ్డు ప్రమాదాలు, ఇతర అనుకోని సంఘటనలు జరగకుండా నివారించేందుకు డిసెంబర్ 31 రాత్రి నుంచి 2026 జనవరి 1 ఉదయం వరకు మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై సైబరాబాద్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. సైబరాబాద్ పోలీసులు 55 బృందాలతో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో మద్యం మత్తులో వాహనాలు నడిపిన 928 మందిని గుర్తించి వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేశారు. వాహనాల వారీగా చూస్తే..మద్యం మత్తులో పట్టుబడిన వారిలో 695 ద్విచక్ర వాహనాలు, 31 మంది త్రిచక్ర వాహనాలు, 199ఫోర్ వీలర్ వాహనాలు, 3 భారీ వాహనాల డ్రైవర్లు ఉన్నారు. నిందితుల డ్రైవింగ్ లైసెన్సులను స్వాధీనం చేసుకుని సంబంధిత ఆర్‌టీఏలకు పంపనున్నట్లు పోలీసులు తెలిపారు. మియాపూర్, ఆర్‌సీ పురం, రాయదుర్గం, గచ్చిబౌలి, కుకట్‌పల్లి, మేడ్చల్, నార్సింగి, రాజేంద్రనగర్,కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా కేసులు నమోదయ్యాయి. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగాసైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల విస్తృత ప్రణాళికలు కారణంగా సైబరాబాద్ పరిధిలో ఎక్కడా పెద్ద రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోలేదని పోలీసులు వెల్లడించారు.న్యూ ఇయర్ సందర్భంగా వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో సైబరాబాద్ పోలీసులు, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులసమన్వయంతో డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి ఉచిత షటిల్ సేవలను ఏర్పాటు చేశారు. సమీప మెట్రో స్టేషన్లు,నిర్దేశిత క్యాబ్ పికప్ పాయింట్లకు ఈ సేవలు అందించడంతో వేడుకల ప్రాంతాల్లో రద్దీ గణనీయంగా తగ్గింది.ఫలితంగా కీలక రహదారి మార్గాల్లో రాత్రి 2 గంటల వరకు ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గింది. మద్యం సేవించి వాహనాలు నడపడంపై 'జీరో టాలరెన్స్' విధానంలో భాగంగాప్రత్యేక దృష్టితో డ్రంక్ డ్రైవింగ్ చర్యలు ఏడాది పొడవునా కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజా భద్రతా దృష్ట్యా రోడ్లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రమాదకరమైన చర్యలకు దూరంగా ఉండాలని సైబరాబాద్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ విద్ఆయవిధానంలో భాగస్వామ్యం చేయాలి

## మంత్రి శ్రీధర్ బాబుకు టి సాట్ సిఇవో వినతి

తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోయే 'నూతన విద్యా విధానం' లో టి-సాట్ నెట్‌వర్క్ ను భాగస్వామిని చేసే విధంగా చూడాలని ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి కోరారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి 'నూతన విద్యావిధానంలో టి-సాట్ భాగస్వామ్యం' పేరుతో టి-సాట్ రూపొందించిన విధి విధానాల ప్రణాళిక డాక్యుమెంట్ ను సీఈవో అందచేశారు. విద్యా శాఖకు సంబంధించి ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక విద్యతో పాటు యూనివర్సిటీ స్థాయిలోనూ టి-సాట్ డిజిటల్ కంటెంట్ అందిస్తోందని సీఈవో వేణుగోపాల్ రెడ్డి మంత్రికి తెలిపారు. విద్యా ఛానళ్ల ప్రసారాల్లో 39 వేల వీడియోలు కలిగి 140 మిలియన్ వ్యూస్ తో దేశంలోనే టి-సాట్ మొదటి స్థానంలో నిలిచి, తెలంగాణలోని సుమారు 80 శాతం చదువరులకు వివిధ రకాల కార్యక్రమాలతో చేరువైందని వివరించారు. ఆధునిక సమాజంలో పూర్తిగా డిజిటల్ మీదే విద్యా వ్యవస్థ ఆదారపడే అవకాశాలున్నందున భవిష్యత్ ను ఆలోచించి టి-సాట్ ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందని వేణుగోపాల్ రెడ్డి మంత్రికి వివరించారు. ఇటీవలి కాలంలో 'ఆన్వల్ స్టూడెంట్ కాంపిటషన్స్-2025' పేరుతో టి-సాట్ నిర్వహించిన పోటీలు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, అధికార యంత్రాంగాన్ని భాగస్వాములను చేయడమే అందుకు ఉదాహారణ అని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించబోయే నూతన విద్యా విధానంలో టి-సాట్ ను సైతం భాగస్వామిని చేస్తే డిజిటల్ కంటెంట్ అందించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి టి-సాట్ డిజిటల్ సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఐటి శాఖ పరిధిలో ఉన్న టి-సాట్ నూతన విద్యావిధాన రూపకల్పనంలో భాగస్వామిని చేసేలా చూడాలని కోరారు. మంత్రిని కలిసిన సందర్భంగా సీఈవో వేణుగోపాల్ రెడ్డి వెంట టి-సాట్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఎండీ సాదిక్ ఉన్నారు.

# అపార్ట్‌మెంటులో అగ్నిప్రమాదం

: ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లిన తెలుగు విద్యార్థులు అక్కడ ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఇటీవలే అనేకం చోటు చేసుకుంటున్నాయి. రెండు రోజుల క్రితం అమెరికాలో తెలంగాణకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ ఘటన మరవకముందే తాజాగా మరో స్టూడెంట్ మృతి చెందారు. కొత్త ఏడాది రోజున జర్మనీ లో ఓ తెలుగు విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. విద్యార్థి తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్‌కు చెందిన తోకల హృతిక్ రెడ్డిగా గుర్తించారు. అతను ఉన్నత చదువుల కోసం జర్మనీ వెళ్లినట్లు తెలిసింది. హృతిక్ నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం సంభవించడంతో.. ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు.

# టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని ఆవిష్కరించిన రాష్ట్ర గవర్నర్ - జర్నలిస్టులకు మార్గదర్శకంగా నిలిచే సమగ్ర డైరీ





**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్, జనవరి 01:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సరానికి సంబంధించిన మీడియా డైరీని రాష్ట్ర గవర్నర్ జిషు?దేవ్ వర్మ గురువారం హైదరాబాద్‌లోని లోక్ భవన్ (రాజ్ భవన్)లో ఘనంగా ఆవిష్కరించారు. జర్నలిజం రంగంలో పనిచేస్తున్న విలేకరులు, మీడియా ప్రతినిధులకు దిశానిర్దేశం చేసేలా, సమగ్ర సమాచారంతో రూపొందించిన ఈ మీడియా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది.

ఈ సందరరేగా టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య గవర్నర్‌కు ఫెడరేషన్ ఆవిరావం, లక్ష్యాలు, జర్నలిస్టుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ గురించి సవివరంగా వివరించారు. ముఖ్యంగా జర్నలిస్టుల వ ృత్తి పరిరక్షణ, హక్కుల కోసం ఫెడరేషన్ చేస్తున్న పోరాటాలు, శిక్షణా కార్యక్రమాలు, రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన యూనిట్ల పనితీరును గవర్నర్‌కు వివరించారు.

అలాగే 2026 మీడియా డైరీలో జర్నలిస్టులకు రోజువారీ పనిలో అవసరమయ్యే కీలక సమాచారం, ప్రభుత్వ శాఖల సంప్రదింపు వివరాలు, అత్యవసర సేవల నంబర్లు, చట్టపరమైన అంశాలు, మీడియా రంగానికి సంబంధించిన మార్గదర్శకాలు, ముఖ్యమైన తేదీలు, క్యాలెండర్ సమాచారం తదితర అంశాలను సమగ్రంగా పొందుపరిచినట్లు తెలిపారు. ఈ డైరీ జర్నలిస్టులకు ఒక మార్గదర్శక గ్రంథంలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

మీడియా డైరీని పరిశీలించిన అనంతరం గవర్నర్ జిషు?దేవ్ వర్మ మాట్లాడుతూ, జర్నలిస్టులు సమాజానికి కళ్లుగా, గొంతుగా పనిచేస్తారని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని, అలాంటి బాధ్యతాయుతమైన వ ృత్తిలో ఉన్న వారికి ఈ విధమైన సమగ్ర సమాచారంతో కూడిన మీడియా డైరీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రశంసించారు. జర్నలిస్టుల వ ృత్తిపరమైన అవసరాలను ద ృష్టిలో ఉంచుకొని ఇంత చక్కగా డైరీని రూపొందించినందుకు టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులను గవర్నర్ అభినందించారు.

అంతకుముందు ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్యతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కో%--%కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, నాయకులు పద్మనాభరావు, జె. ఉదయభాస్కర్ రెడ్డి, గోపాల్ తదితరులు గవర్నర్ జిషు?దేవ్ వర్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఫెడరేషన్ చేపడుతున్న కార్యక్రమాలపై గవర్నర్ ఆసక్తిగా ఆరా తీశారు.

అనంతరం సచివాలయంలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి టీడబ్ల్యూజేఎఫ్ 2026 మీడియా డైరీని ప్రత్యేకంగా ఆవిష్కరించారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ, జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వ ద ృష్టికి తీసుకువచ్చే కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అలాంటి జర్నలిస్టులకు ఉపయోగపడే విధంగా రూపొందించిన ఈ మీడియా డైరీ అభినందనీయమని పేర్కొన్నారు.

ఇదే క్రమంలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక కూడా టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ఫెడరేషన్ ప్రతినిధులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి, స్పెషల్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక గారికి పూల బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మొత్తంగా జర్నలిస్టుల వ ృత్తి జీవితానికి దోహదపడేలా, సమాచార భాండాగారంలా రూపొందించిన టీడబ్ల్యూజేఎఫ్ 2026 మీడియా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా, విజయవంతంగా ముగిసింది.

# టిడబ్ల్యూజేఎఫ్ 2026 నూతన సంవత్సర మీడియా డైరీ ఘన ఆవిష్కరణ



**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్, జనవరి 1** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టుల అవసరాలను ద ృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా రూపొందించిన 2026 నూతన సంవత్సర మీడియా డైరీని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి చేతుల మీదుగా గురువారం రాష్ట్ర సచివాలయంలో ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. రాష్ట్రంలోని జర్నలిస్టులకు మార్గదర్శకంగా, వ ృత్తి నిర్వహణకు ఉపయోగపడే కీలక సమాచారం, ప్రభుత్వ విభాగాల వివరాలు, ప్రజాప్రతినిధుల సంప్రదింపు వివరాలు తదితర అంశాలతో ఈ డైరీని సమగ్రంగా రూపొందించారు.

ఈ సందరరేగా ముందుగా టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగో స్థంభంగా మీడియా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడంలో, ప్రభుత్వ విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించడంలో జర్నలిస్టుల సేవలు అమూల్యమని ప్రశంసించారు. సమాజంలో నిజానిజాలను నిరరేయంగా వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతాయుత పాత్రను మీడియా పోషించాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల వ ృత్తి జీవితానికి దోహదపడే విధంగా ఈ డైరీని రూపొందించామని తెలిపారు. రోజువారీ వార్తా సేకరణలో, ప్రభుత్వ కార్యాలయాల సమాచారం తెలుసుకోవడంలో, అధికారులతో సంప్రదింపులకు ఈ డైరీ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టుల ఐక్యత, హక్కుల పరిరక్షణే టిడబ్ల్యూజేఎఫ్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో-కన్వీనర్లు పి ఆనందం, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, వల్లాల జగన్, కుడుతాడి బాపురావు పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల వ ృత్తి సమస్యలపై టిడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటం చేస్తోందని, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ జర్నలిస్టులకు న్యాయం జరిగేలా క ృషి చేస్తామని తెలిపారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు పద్మనాభరావు, గోపాల్ తదితరులు పాల్గొని ఈ డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మొత్తంగా టిడబ్ల్యూజేఎఫ్ 2026 నూతన సంవత్సర మీడియా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. జర్నలిస్టుల వ ృత్తి అభివ ృద్ధికి, వారి అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ డైరీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వెలిచాల రాజేందర్ రావు.



**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 1**
కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి.
మేయర్ పీఠం దక్కించుకోవాలి.
సీఎం రేవంత్ రెడ్డి సూచన.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా రాజేందర్ రావు ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాజేందర్ రావు పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. కరీంనగర్ నియోజకవర్గంలో 20 గ్రామాలు ఉండగా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 11 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఒంటి చేత్తో గ్రౌండ్లో ఉండి గెలిపించానని ముఖ్యమంత్రి కి రాజేందర్ రావు వివరించారు. సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే కరీంనగర్ రూరల్ కొత్తపెల్లి మండలాలపై ప్రత్యేక ద ృష్టి సాధించానని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక నుంచి వారి గెలుపు కోసం అర్ధరాత్రి వరకు ప్రచారం నిర్వహించానని సీఎం ద ృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా వారికి అన్ని రకాలుగా వెన్ను దన్నుగా ఉండి 11 మంది సర్పంచులను గెలిపించానని తెలిపారు. కరీంనగర్ నగరం తో పాటు కరీంనగర్ రూరల్ కొత్తపెల్లి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రౌండ్లో ఉండి వర్క్ చేస్తున్నానని ముఖ్యమంత్రికి వివరించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతము. సర్పంచుల గెలుపులో కీలక పాత్ర పోషించిన రాజేందర్రావును ప్రత్యేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. రాజేందర్ రావు పనితీరుపై సంతోషం వ్యక్తం చేశారు. ఇదే సూర్తితో కరీంనగర్ నగర పాలక సంస్థ పై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడం లక్ష్యంగా పనిచేయాలని రాజేందర్ రావుకు ముఖ్యమంత్రి సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి మేయర్ పీఠం దక్కించుకునేలా క్రియాశీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చెప్పారని రాజేందర్రావు పేర్కొన్నారు. నూతన సంవత్సరం వేళ కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు సర్పంచ్ ఎన్నికల్లో 11 మందినీ గెలిపించడంపై సీఎం రేవంత్ రెడ్డి వెన్నుతట్టి ప్రోత్సహించి సంతోషం వ్యక్తం చేశారని రాజేంద్ర రావు పేర్కొన్నారు.

# బంగలాలో హిందువులపై ఆగని దాడులు

బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణకాండలు ఆగటం లేదు. కొంతమంది మతోన్మాదులు టార్గెట్ చేసి మరీ హిందువులపై దాడులు చేసి చంపేస్తున్నారు. నెలలో నలుగురు హిందువులపై దాడులు జరగటం అక్కడి హిందువులను తీవ్రంగా భయపెడుతోంది. డిసెంబర్ 16వ తేదీన ఓ బట్టల ఫ్యాక్టరీలో పని చేస్తున్న దీపు చంద్రదాస్ అనే యువకుడు మతోన్మాదుల దాడికి గురయ్యాడు. అతడితో పాటు పని చేస్తున్న వారే దారుణానికి ఒడిగట్టారు. కొట్టి చంపేసి, చెట్టుకు వేలాడదీసి కాల్చేశారు. దైవ దూషణకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ ఈ ఘోరం చేశారు. ఈ సంఘటన జరిగిన వారం రోజులకే రాజ్‌భరీలోని హోసయ్‌దంగ గ్రామానికి చెందిన 29 ఏళ్ల అమ్రిత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే యువకుడిని మతోన్మాదులు దారుణంగా కొట్టి చంపేశారు. దొంగతనాలకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఈ ఘోరానికి ఒడిగట్టారు. 29వ తేదీన సైల్‌హెట్ సదర్ కాదిర్‌పురకు చెందిన భజేంద్ర బిశ్వాస్ అనే 40 ఏళ్ల వ్యక్తి తనతో పాటు పని చేసే యువకుడి చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. ఆ యువకుడు భజేంద్రను తుపాకితో కాల్చి చంపేశాడు. పొరపాటున తుపాకీ పేలటంతో ఈ దారుణం జరిగిందని పోలీసులకు చెప్పాడు. మూడు సంఘటనల నుంచి తేరుకోక ముందే మరో సంఘటన జరిగింది. డిసెంబర్ 31వ తేదీన ఖోకన్ దాస్ అనే హిందూ వ్యక్తి మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యాడు. ఆస్పత్రి బెడ్‌పై ప్రాణాలతో పోరాడుతూ ఉన్నాడు. షరియాత్పూర్ జిల్లాలో ఈ దారుణం చోటుచేసుకుంది. నిన్న రాత్రి ఖోకన్ దాస్ ఇంటికి వెళుతూ ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే ఓ గ్యాంగ్ అతడిపై కత్తులతో దాడి చేసింది. విచక్షణా రహితంగా పొడిచేసింది. తర్వాత అతడిపై గ్యాంగ్ సభ్యులు కిరోసిన్ పోసి నిప్పంటించారు. అక్కడినుంచి పారిపోయారు. స్థానికులు అతడ్ని గుర్తించి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ డాక్టర్ శబరీష్,





**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి.1**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ లోని తన చాంబర్ లో రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1, 2026 నుండి జనవరి 31, 2026 వరకు జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు - 2026 నిర్వహించనున్నట్లు దీని యొక్క నేపథ్యం సీక్ సే సురక్ష టెక్నాలజీ సే పరివర్తన అని అందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. రోడ్డు భద్రత వారోత్స కరపత్రాలను పంచడం బ్యానర్లను ఏర్పాటు చేయడం వాటిని జిల్లా కలెక్టర్ ఎస్పీ చేతుల మీదుగా విడుదల చేయడం రోడ్డు భద్రత ప్రతిజ్ఞను చేయించడం జరుగుతుందని, పాఠశాల కూడళ్ళలో బ్యానర్లను పోస్టర్లను అంటించడం సీట్ బెల్ట్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, హెల్మెట్ ధరించడం దీనికి సంబంధించి పాఠశాల, కాలేజీల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించడం కరపత్రాలను పంపిణీ చేయడం ఉల్లంఘించిన వారిపై చర్యలపై అవగాహన కల్పించడం 01.01.2026 నుండి 03.01.2026 వరకు జరుగుతుందని అన్నారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం, స్కూల్ బస్సుల భద్రతను పరీక్షించడం, విద్యార్థులచే వ్యాసరచన క్విజ్ పోటీలు వేగ నియంత్రణ మీద తనిఖీలు బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, పాదాచారుల భద్రత గురించి అవగాహన కల్పించడం పోలీసు రవాణా మరియు ఆర్ అండ్ బి అధికారులచే 04.01.2026 నుండి10.01. 2026 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అధికలోడు మరియు అధిక ప్రయాణికులతో వెళ్తున్న వాహనాలను తనిఖీలు చేయడం ఎన్ ఎస్ ఎస్/ ఎన్ సి సి వాలంటీర్ల ను ర్యాలీలో పాల్గొని టాక్సీ, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత ప్రయాణికుల భద్రత గురించి అవగాహన కల్పించడం ముగ్గుల పోటీలు నిర్వహించడం జిల్లాలో ఉన్న గ్రామాల్లో ఉత్తమ రోడ్డు భద్రతను పాటిస్తున్న ఒక గ్రామాన్ని ఎన్నుకోవడం సినిమా హాల్లో ప్రదర్శనలు చేయడం వాహనాల ఫిట్నెస్ మరియు పొల్యూషన్ పత్రాలను తనిఖీలు చేయడం 11.1.2026 నుండి 17. 1. 2026 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులచే పెయింటింగ్ పోటీలను నిర్వహించడం ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు భద్రతలను అవగాహన కల్పించడం ప్రతి ఆర్టీవో ఆఫీస్ లో 15 నిమిషాలు ఆడియో మెసేజ్ ద్వారా రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించడం పాఠశాలల్లో వర్క్ షాప్స్ నాటకాల ద్వారా అవగాహన సైకిల్ ర్యాలీలు, ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా పర్యావరణ భద్రతతో రోడ్డు భద్రత నిర్వహించడం జిల్లా రోడ్డు భద్రతా కమిటీ ద్వారా బ్లాక్ స్పాట్లను సరి చేయడం బస్టాండు ఆటో స్టాండ్లలో కరపత్రాలను పంపిణీ చేయడం పిల్లలచే రోడ్డు భద్రత గురించి ఆటపాటల తో అవగాహన కల్పించడం 18.1.26 నుండి 24.1.26 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజా రవాణా భద్రత గురించి వాటికి సంబంధించిన ఆప్స్ గురించి ప్రమాదాలకు ప్రతిస్పందించడం రేడియం స్టిక్కర్స్ గురించి అవి లేని భారీ వాహనాల మీద తనిఖీలు ప్రథమ చికిత్స అత్యవసర ప్రమాదాలకు ప్రతిస్పందించడం వైద్యశాఖ, రెడ్ క్రాస్ వారిని భాగస్వాములను చేయడం మీడియా ద్వారా అవగాహన కల్పించడం నివేదికలను మీడియా ద్వారా తెలియపరచడం 25.1. 26 నుండి 30.1. 26 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 31.1.26 ఉత్తమ అధికారులను, వాలంటీర్లను, పాఠశాలలకు, డ్రైవర్లకు అవార్డులు పంపిణీ నెలవారి నివేదికలను జరిగిన కార్యక్రమాలను తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీవో జైపాల్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సాయిచరణ్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

# ఓటర్ల ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటె సంప్రదించండి.. మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్

**(తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట)**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ ఓటర్ జాబితాను గురువారం జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలోని నోటిస్ బోర్డు లో ప్రచురించడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందరరేగా అయన మాట్లాడుతూ... ఓటర్ ముసాయిదాలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న లిఖిత పూర్వకంగా స్వీకరించి వాటిని త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఓటర్ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న లిఖిత పూర్వకంగా అర్జి చేసుకోవాలని అయన తెలిపారు. నేటి నుండి ఈ నెల 4వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 వరకు అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టి.పి.వో శ్రీధర్, టి.పి.ఎస్. రాజ్ కుమార్, టి.పి.బి.వో దీపిక, ఎఈ వికాస్, జే.ఎ.వో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అస్సిస్తేంట్లు వాణి, భాస్కర్, శ్రీనివాస్ లతో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





# అందుగులపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా 2026 నూతన సంవత్సర వేడుకలు

**- నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గానికి సన్మానం**
**- పంచాయతీ పాలకులకు ఆత్మీయ సన్మానం చేసిన విద్యా గురువులు ఆనందాన్ని వ్యక్తం చేసిన విద్యార్థి విద్యార్థినీల తల్లిదండ్రులు**

**తెలుగు వెలుగు న్యూస్ : జనవరి 1 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**





తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ నెలలో జరిగిన రెండవ సాధారణ ఎన్నికలలో పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన గుర్రపు అంజయ్య ని , ఉప సర్పంచ్ గా ఎన్నికైన తలారి స్వప్న ని , 4వ వార్డు సభ్యులు పొలివేన కుమార్ లను గురువారం రోజు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం. రామయ్య 2026 నూతన సంవత్సరం సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను పాఠశాలకు ఆహ్వానించి గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్ , వార్డు సభ్యులచే విద్యార్థుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకొని , కేక్ కట్ చేయించి , నూతనంగా ఎన్నికైన గ్రామ ప్రజా ప్రతినిధులకు శాలువా , పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అందుగులపల్లి గ్రామ సర్పంచ్ గుర్రపు అంజయ్య మాట్లాడుతూ మా గ్రామంలో పిల్లలందరికీ నాణ్యమైన చదువు అందించాలని పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావచ్చు అని తెలిపారు. హెచ్ఎం. రామయ్య మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల వలనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఉపాధ్యాయుడు లింగమల్ల శంకరయ్య మాట్లాడుతూ దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు గ్రామాలు అభివృద్ధి చెందితే మండలం అభివృద్ధి చెందుతుంది మండలాలు అభివృద్ధి చెందితే జిల్లాల అభివృద్ధి చెందుతాయి జిల్లాల అభివృద్ధి చెందిన రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి రాష్ట్రాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని అలాంటి గ్రామాలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే ప్రజా ప్రతినిధుల సేవలే కీలకమని తెలిపారు. పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ సన్మాన కార్యక్రమం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఒకవైపు పంచాయతీ పాలకులు ఒక వైపు విద్యాబుద్ధులు చెప్పే విద్యా వ్యవస్థలోని విద్య గురువులు రెండు వ్యవస్థలు కలిసి మా గ్రామాన్ని అన్ని రకాలుగా ముందంజలోకి తీసుకువెళ్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు అర్ఫిన్ , సోమి చెట్టి , లింగమల్ల శంకరయ్య ,శీర్షా , ఆయా సుమా , అటెండర్ లక్ష్మయ్య , పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన పినపాక సర్పంచ్ అలివేలు.

**పినపాక, జనవరి 1,తెలుగు వెలుగు న్యూస్.**

పినపాక గ్రామ సర్పంచ్ అలివేలు లబ్దిదారులకు ఇశీదిరమ్మ చీరలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ అలివేలు,ఉప సర్పంచ్ ను మహిళా సంఘాల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల నాయకులు, వివోఏలు పాల్గొన్నారు.



# వివాహ ప్రోత్సాహక బహుమతిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి...

**జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు**

**తెలుగు వెలుగు న్యూస్ : జనవరి 01( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**



ప్రభుత్వం అందిస్తున్న వివాహ ప్రోత్సాహక బహుమతిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణుగోపాల్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న దివ్యాంగుల, సకలాంగులకు వివాహం చేసికొనినచో ప్రభుత్వం అందిస్తున్న రూ.1,00,000 వివాహ ప్రోత్సాహక బహుమతిని దివ్యాంగులు, దివ్యాంగులను వివాహం చేసుకొనిన కూడా మంజూరు చేయడానికి ప్రభుత్యము ఉత్తర్వులు జారీ చేసినారు. కావున దివ్యాంగులు, సకలాంగులు వివాహం చేసికొన్న తేదీతో 19.05.2025, తరువాత దివ్యాంగులను వివాహం చేసుకున్న దంపతులు www.epass.telangana.gov.in అనే వెబ్సైట్ ద్వారా ధరఖాస్తు చేసికొని సంబంధిత దరఖాస్తు ఫారం ను జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయములో అందించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఇల్లూరు యస్సీ కాలనీ యువతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు మర్తా ఈశ్వరరావు.

**తెలుగు వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్**



ఇల్లూరు గ్రామంలోని యస్సీ కాలనీ యువతకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్తా ఈశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన యువతతో మాట్లాడుతూ కొత్త సంవత్సరం అందరికీ శాంతి, సుఖసంతోషాలు, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. యువత సమాజ మార్పులో కీలక పాత్ర పోషిస్తుందని, విద్య, ఉపాధి, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ యువతకు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు యస్సీ కాలనీ యువత పాల్గొన్నారు.

# డాక్టర్ జంగా నవీన్ రెడ్డి గారికి ఇల్లూరు యువత జన్మదిన శుభాకాంక్షలు..

**తెలుగు వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..మధిర:-**



హైకేర్ హస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ జంగా నవీన్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని ఇల్లూరు యువత హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కరోనా వంటి క్లిష్ట సమయంలోనూ నిరంతర సేవలతో ప్రజల ప్రాణాలు కాపాడిన డాక్టర్ నవీన్ రెడ్డి గారి సేవలను ఈ సందర్భంగా యువత కొనియాడారు. ప్రజారోగ్యానికి అంకితభావంతో పనిచేస్తున్న ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఇల్లూరు యువత ఆకాంక్షించింది..

# వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి మహా పర్వదినాలను అధిక సంఖ్యలో భక్తులతో కిటకిట స్వర్ణగిరి.





**●దివ్య క్షేత్రం వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కోవ లక్ష్మణ్**

**తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి మహా పర్వదినాలను పురస్కరించుకొని సికింద్రాబాద్ లోక్సభ నియోజకవర్గ ఇన్చార్జ్ బిజెపి పార్టీ మాజీ పార్లమెంటు సభ్యుడు కోవా లక్ష్మణ్ ఈరోజు ఉదయం కుటుంబ సమేతంగా ఉత్తర ద్వారం ద్వారా ఆలయంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు ముందుగా స్వామివారి పాదాల వద్ద ఆలయ వ్యవస్థాపకులు శ్రీ మానేపల్లి రామారావు శ్రీ మానేపల్లి మురళీకృష్ణ శ్రీ మానేపల్లి గోపికృష్ణ కే లక్ష్మణ్ గారికి ప్రత్యేకంగా స్వాగతం పలికారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు అనంతరం ఆల వ్యవస్థాపకులు స్వామి వారి చిత్రపటాన్ని లడ్డు ప్రసాద్ ని కే లక్ష్మణ్ గారి దంపతులకు అందజేశారు.

# స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో గజరాజును మాడవీధుల్లో ఊరేగిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.

**తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**





భువనగిరి స్వర్ణగిరి శ్రీమన్నారాయణ దేవాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు స్వర్ణగిరి శ్రీమన్నారాయణ దివ్య క్షేత్రంలో గజ మహారాజుకు ఆలయ అర్చకులు మరియు ఆలయ ఫౌండర్ మానేపల్లి రామారావు మన్నేపల్లిగోపికృష్ణ మన్నేపల్లి మురళి కృష్ణ వ్యవస్థాపకుల సమక్షంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గజరాజును మాడవీధుల్లో ఊరేగిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గజరాజు దర్శనం పొందారు.

# ప్రాథమిక పాఠశాల కు సౌకర్యాలను కల్పిస్తాం

**తెలుగు వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 1)**

ఎల్లారెడ్డిపేట మండల సర్పంచ్ ల. ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల కు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామని గురువారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య అన్నారు ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలకు 11వ వార్డు సభ్యుడు ఎస్కే సమద్ వారి కుమారుడు స్మారకార్థం మంచినీటి ప్లాంటును



ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు అసంపూర్ణంగా ఉన్న రెండు తరగతి గదులకు జిల్లా కలెక్టర్ ద్వారా నిధులు మంజూరు చేయించి పూర్తిస్థాయిలో పనిచేసేందుకు జిల్లా కలెక్టర్ ద్వారా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం గౌస్ బాధ్యత తీసుకోవడం జరిగింది అన్నారు 26 జనవరి కి ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి స్వీట్లు నిమ్మ బాలచందర్ రెడ్డి విద్యార్థులకు ప్రైజులను సమకూరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు పాఠశాలలో గ్రీనరీ కనపడే విధంగా మొక్కలను ఒకటో వార్డు సభ్యుడు సిరిపురం ప్రమీల మహేందర్ అందించడం జరుగుతుందన్నారు రెండు రోజులలో పాఠశాలకు నీటి వసతిని సమకూరుస్తానని అదనంగా టాయిలెట్లు గదులను కూడా మంజూరు చేపిస్తానని సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు హామీ ఇచ్చానన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరాజ్ పాలకవర్గానికి సన్మానం చేశారు వార్డు సభ్యులు దొమ్మాటి వెంకటలక్ష్మి అంబటి పద్మ జెల్ల రవి. అనరాశి నర్సింలు. విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మెదక్‌సిద్దిపేట జాతీయ రహదారిపై అధికారుల నిర్లక్ష్యం

- ●నత్తనడకన సాగుతున్న రోడ్డు పనులు
- ●ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ప్రమాదాలు, మరణాలు
- ●బిజెపి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్

**ఎల్కతుర్తి జనవరి 01 తెలుగు వెలుగు**

ఎల్కతుర్తి మీదుగా వెళ్లే మెదక్ సిద్దిపేట జాతీయ రహదారి గత కొద్ది నెలలుగా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని ఎల్కతుర్తి బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి విస్తరణ మరమ్మతు పనులు నత్తనడకన



కొనసాగుతుండటంతో నడిరోడ్డుపై కంకర విస్తరించి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోడ్డు పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నాయని ఇప్పటికే పలువురు గాయపడటంతో పాటు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో సరైన సూచిక బోర్డులు, హెచ్చరికలు లేకపోవడం వల్ల ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని అన్నారు. ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు పనులపై పర్యవేక్షణ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో మరిన్ని ప్రాణనష్టాలు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తక్షణమే రోడ్డు పనులను వేగవంతం చేసి నడిరోడ్డుపై ఉన్న కంకరను తొలగించి ప్రయాణికుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను మాంతుర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# వైకుంఠ ఏకాదశి మహా పర్వదినాలను పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకున్న మంత్రి పొన్నం ...

- ●స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారిని మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా దర్శించుకోవడం

**తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి మహా పర్వదినాలను పురస్కరించుకొని తెలంగాణ శాసనసభ్యుడు బిసి సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఈరోజు ఉదయం శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. ముందుగా ఆలయ





వ్యవస్థాపకులు శ్రీ మానేపల్లి రామారావు శ్రీ మురళి కృష్ణ ఆలయ అర్చకులు ప్రత్యేకంగా స్వాగతం పలికి ఆలయంలోకి స్వాగతించారు పొన్నం ప్రభాకర్ గారి దంపతులు దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం ఆలయంలోని జల నారాయణ స్వామి వారిని దర్శించుకున్నారు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ వ్యవస్థాపకులు పొన్నం ప్రభాకర్ గారి దంపతులకు లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, సజ్జన్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి గారిని ఉదయం అభిషేక దర్శనం చేసుకుని వేద పండితులు మంత్రిగారికి ఆశీర్వచనం...





**మంత్రి గారికి జ్ఞాపికతో స్వామివారి తీర్థప్రసాదాలు అందజేత...**

**మంత్రిగారికి బొక్క ఇచ్చి శాలువాతో సన్మానం..**

**పోత్నాక్ తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

నూతన సంవత్సర సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రోడ్డు రవాణా శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి గారిని ఉదయం అభిషేక దర్శనం చేసుకుని వేద పండితులు మంత్రిగారికి ఆశీర్వచనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు పాల్గొని మంత్రి గారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అబ్జర్వర్ బోనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోతున్న ప్రమోద్ కుమార్ మంత్రి గారికి 1994 రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షునిగా ఉన్న సమయంలో బోర్డ్ ఆఫ్ ఇంటర్ మీడియట్ ఆఫీస్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమం సంబంధించి ఆనాటి ఫోటోగ్రాపికను అందజేయడం జరిగింది మంత్రి కొన్న ప్రభాకర్ అట్టి ఫోటోను చూసి ఆశ్చర్యపోయి 32 సంవత్సరాల క్రితం ఆనాటి ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు విద్యార్థుల భవిష్యత్తు కొరకు అనేక ఉద్యమాలు పోరాటాలు చేశామని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగింది. మంత్రిని ఉన్న ప్రభాకర్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పడిగల ప్రదీప్ బెండ సాయి సిద్ధార్థ భరత్ గౌడ్ చిర్ర శ్రీశైలం రమేష్ నాయక్ దాసరి మధు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి ఘన స్వాగతం పలికిన పోత్నక్





**తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

నిన్న రాత్రి తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు రోడ్డు రవాణా శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ నూతన సంవత్సరం సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి నిన్న రాత్రి విచ్చేసి రాష్ట్రపతి భవన్ వద్ద గెస్ట్ హౌస్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోత్నక్ ప్రమోద్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసి దానిని మేము ప్రభుత్వం లోకి రాగానే ఒక్కొక్కటిగా సరి చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ ప్రజా సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి ఉప ముఖ్యమంత్రి గారికి మంత్రివర్గ సహచరులకు అందరికీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో దర్గాయి హరి ప్రసాద్ పడిగెల ప్రదీప్ పిట్టల బాల్ రాజు పట్నం ప్రణయ్ జిల్లా ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా ఈస్ట్ ఆనంద్ బాగ్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ జన్మదిన వేడుకలు ...

**మేడ్చల్ మల్కాజిగిరి, 01 జనవరి, తెలుగు వెలుగు న్యూస్**

మల్కాజిగిరి నియోజకవర్గం, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని పీవీఎన్ కాలనీ కార్పొరేటర్ కార్యాలయం వద్ద డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్‌కుమార్ జన్మదిన వేడుకలను డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి , కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ప్రేమ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా సుమారు 30 మంది వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేసి, సామాజిక సేవా భావాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి, సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్, వేముల శ్రీనివాస్, శంకర్, బ్రహ్మయ్య రాము,



సచిన్ ఉపేందర్, సోమయ్య, వాజిద్ అలీ, ఆరిఫ్, సలీం, రోజా, కృష్ణవేణి, పద్మ, మోయిన్, మజీద్, రామకృష్ణ, కిషోర్, రత్నభూషణ్, ఆంథోనీ, హరికిషన్ రాహుల్, అత్తర్, వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు వినయ్, శాంతాబాయి, నాగమణి, రేవతి సహా పలువురు మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లూరు గ్రామశాఖ, యువత కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు..

**తెలుగు వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**

ఇల్లూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ మరియు యువత కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిశోర్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఘనంగా తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కిశోర్ గారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు యువత సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత ప్రజల దగ్గరకు తీసుకెళ్లేందుకు



కలిసికట్టుగా పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లూరు గ్రామశాఖ అధ్యక్షుడు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పత్తెపరుపు సంగయ్య గారు,కోట.రాకేష్, కోట.వెంకటేశ్వర్లు, కోట.వాసు,కటారపు. పుల్లయ్య, గద్దల. కళ్యాణ్, గద్దల.రాకేష్, కోట.శ్రీను, కోట. అశోక్, యువత కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు ఏసీపీ కార్యాలయాన్ని, మహేశ్వరం డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేయాలి

## జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

**తెలుగు వెలుగు ప్రతినిది పి శ్రీనివాస్**



పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల ముంగిటకు ప్రభుత్వ కార్యాలయాలు తీసుకురావడం హర్షనీయమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పేర్కొన్నారు. నాలుగు మండలాలకు ప్రధాన కూడలి అయిన, పూర్వపు సమితి ఆమనగల్లు మండల కేంద్రంలో ఏసీపీ( పోలీస్) కార్యాలయం ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కడ్తాల్ పోలీస్ స్టేషన్ ను ఆమనగల్లు ఏసీపీ కార్యాలయంలో కలిపి.. ఆమనగల్లు ఏసీపీ కార్యాలయాన్ని మహేశ్వరం డిసిపి లో కలపాలని విజ్ఞప్తి చేశారు. ఆమనగల్లు, కడ్తాల్, మాడుగుల, తలకొండపల్లి మండలాల ప్రజలకు జిల్లా కార్యాలయాన్ని రంగారెడ్డి కలెక్టరేట్ కు సమీపంలో ఉండడంతో ప్రజలకు ఎంతో ఆమోదయోగంగా ఉంటుందని ఆచారి చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి.. ఆమనగల్లులో ఏసీపీ కార్యాలయంతో పాటు, కడ్తాల్ పోలీస్ స్టేషన్ ను ఆమనగల్లు ఏసీపీలో కలపాలని, ఆమనగల్లు ఏసీపీని మహేశ్వరం డీసీపీలో కలిపేలా గౌరవ ఎమ్మెల్యే, ఎంపీ లు కృషి చేయాలని డిమాండ్ చేసారు.

తెలుగు-వెలుగు
శుక్రవారం జనవరి 2, 2026

# మతాలకు అతీతంగా

●అయ్యప్ప స్వాములకు ముస్లిం సోదరుడి అన్న ప్రసాదం
●మెట్ పల్లిలో మత సామరస్యాన్ని చాటుకున్న ఖుతుబొద్దీన్ పాషాకోరుట్ల నియోజకవర్గం

తెలుగు వెలుగు న్యూస్ జనవరి 01 మెట్ పల్లి :





మతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేశాడు ఓ ముస్లిం సోదరుడు. పట్టణంలోని అయ్యప్ప స్వామి సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసి, అందరికి ఆదర్శంగా నిలించాడు మెట్ పల్లి పట్టణానికి చెందిన మహ్మద్ ఖుతుబొద్దీన్ పాషా. పట్టణానికి చెందిన సుమారు 25 మంది స్వాములకు బిక్ష చేశారు. ఇందులో భాగంగా గురువారం మెట్ పల్లి చెందిన ఎండి ఖుతుబొద్దీన్ పాషా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేశాడు. స్వయంగా అయ్యప్పలకు వడ్డించి తాను భిక్షను తిని మత సామరస్యాన్ని చాటి అందరికి ఆదర్శంగా నిలిచాడు. మతాలను పక్కనపెట్టి ఖుతుబొద్దీన్ పాషా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని అయ్యప్ప స్వాములు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే అయ్యప్ప మాల ధారణ సమయంలో ముస్లిమ్ సోదరులు ఎవరో ఎకరు ముందుకు వచ్చి అయ్యప్పలకు అన్నదానం చేస్తున్నారని తెలిపారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఖుతుబొద్దీన్ పాషా మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేయించడం చాలా సంతోషంగా ఉందని మతాలను పక్కన పెట్టి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు అయ్యప్ప స్వాములు. మతసమరస్యానికి ప్రతీకగా శబరిమలై వెళ్లే ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు.. ఏరిమెలిలో ఉన్న వావరు స్వామిని దర్శించుకున్న తరువాతే అయ్యప్ప స్వామిని దర్శించుకుంటారని ఖుతుబొద్దీన్ పాషా అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప స్వామి దీక్ష భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# దండేపల్లి ఎక్లేసియా చర్చ్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు





న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించి ప్రేమవిందు భోజనాలు పెట్టారు

ఎల్కతుర్తి జనవరి 01 తెలుగు వెలుగు

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో కాజీపేట ఎక్లేసియా చర్చ్ అనుబంధ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గొలిపెల్లి సంపత్, ఉప సర్పంచ్ శనిగరపు సందీప్, పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు వంగరాజ కొమురయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చ్ అధ్యక్షులు జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ, చర్చిలో న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం చర్చిలో ప్రేమ విందు ఏర్పాటు చేసి గ్రామంలోని పేదలకు భోజనాలు అందించడం ఆనవాయితీగా కొనసాగుతోందని చెప్పారు. అలాగే గత 20 సంవత్సరాలుగా ప్రతి న్యూ ఇయర్ సందర్భంగా పేదలకు బట్టలు, దుప్పట్లు, చీరలు పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సంవత్సరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లను ఘనంగా స్వాగతించి, జ్ఞాపకంగా మోమెంటోలు అందజేశారు. అనంతరం న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. చర్చ్ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని సర్పంచ్, ఉప సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, ఉపాధ్యక్షులు జూపాక రమేష్, జూపాక కోనేరు, జూపాక సుధాకర్, జూపాక రాజయ్య, ఏలియా, బాబు, సంఘ కాపరి జూపాక నిర్మల జోసెఫ్, జూపాక జోయల్‌తో పాటు సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా 2026 నూతన సంవత్సర వేడుకలు

● కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 1



మహబూబాబాద్ పట్టణ పరిధిలోభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నేడు ఘనంగా నూతన సంవత్సర వేడుకలు స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం వీరభవన్ లో నిర్వహించడం జరిగింది . ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు అన్నారు ఈ నూతన సంవత్సరం మహబూబాద్ పట్టణ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని వారు ఎంచుకున్న లక్ష్యాలు నెరవేరాలని వారు పనిచేస్తున్న రంగాల్లో దినదిన అభివృద్ధి చెంది అందరూ ఆనందంగా ఉండాలని అన్నారు మానుకోటలో ప్రజలందరూ కులమతాలు లేకుండా ఐకమత్యంతో కలిసి మెలసి ఉండాలన్నారు ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పార్టీ శ్రేణులు అందరూ జనవరి 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే శతాబ్ది సభలు జయప్రదం చేయాలన్నారు ఈ నూతన సంవత్సరంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను మానుకోట ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వీరవిల్లి రవి వెలుగు శ్రావణ్ ఆబోతు అశోక్ జలగం ప్రవీణ్ వంకాయలపాటి చిరంజీవి చిదిరాల జ్ఞానేశ్వర్ మంద శంకర్ అల్లి వేణు,గాదం శ్యాంప్రసాద్ యాదవ్ పుల్లకందం రమేష్ బల్లెం శ్రీకాంత్ రాగం మల్లయ్య మేక వెంకటేష్ మెతుకు కుమార్ ఓం ప్రకాష్ పరమేశ్వర్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ చారి శ్రీనివాస్ కూరాకుల పాల్ తండా శ్రీనాథ్ మంద శ్రీను రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జరిగిన జైపూర్ మీడియా అసోసియేషన్ ప్రారంభోత్సవం,





●ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన జైపూర్ సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ శ్రీధర్,

తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 1 2026:

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో జైపూర్ మీడియా అసోసియేషన్. రిజిస్ట్రేషన్ నెంబర్ 465/2025 (ప్రెస్ క్లబ్)ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జైపూర్ సీఐ నవీన్ కుమార్, ఎస్ ఐ శ్రీధర్ లు హాజరయ్యారు. సిఐ నవీన్ కుమార్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో 4వ స్తంభంగా జర్నలిజం ను పేర్కొంటారని,ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పత్రికలు పని చేయాలని,ప్రజల అభివృద్ధి తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పల్లా రాజశేఖర్,గౌరవ అధ్యక్షులు కట్కూరి తిరుపతి,ఉపాధ్యక్షులు మంతెన సమ్మయ్య,ప్రధాన కార్యదర్శి నేరెళ్ల నరేష్ గౌడ్,కోశాధికారి సిరిపురం మధు,సహాయ కార్యదర్శి గాజుల సదానందం,ప్రచార కార్యదర్శి మహమ్మద్ నజీర్, కార్యవర్గ సభ్యులు మార్క శేఖర్,తొడుపునూరి కృష్ణమూర్తి ,రేగుంట వెంకటేశ్వర్లు,మంతెన సతీష్ లు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ బెల్లంపల్లి 7మండలాల కమిటీ ఎన్నిక,

తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 1 2026:


TELANGANA RAJYADHIKARA PARTY
MAHESH VARMA
DISTRICT PRESIDENT
MANCHERIAL
తేది : 01/01/2026
అధ్యక్షులు — ప్రధాన కార్యదర్శులు
Office Address : H.NO: 23/23, Vinayakanagar, Chunnambattiwada, Mancherial (Dist) Telangana

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి అసెంబ్లీ పరిధిలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశానుసారంగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ కొమ్ముల ప్రవీణ్ సూచన మేరకు, బెల్లంపల్లి నియోజకవర్గం లోని 7మండలాలకు అధ్యక్ష, కార్యదర్శులను నియమించడం జరిగింది. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని మంచిర్యా ల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ తెలిపారు. బాధ్యతల్లో నియమించబడినవారు పార్టీ నిర్మాణానికి కృషిచేయాలని, గ్రామ,మండల ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ... పార్టీ సిద్ధాంతాలను, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. నూతన సంవత్సరంలో నూతన రాజకీయాలకు శ్రీకారం చుట్టాలని ప్రతిఒక్కరికి శుభాకాంకాలు తెలియజేసారు. ఈ నియామక ఉత్తర్వులను పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంటెంకి శ్రీనివాస్ ప్రకటించారు. వివరాలు ఇలా ఉన్నాయి కాసిపేట అధ్యక్షులు పిట్టం వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జాడి సాయి తేజ, కన్నెపెల్లి అధ్యక్షులు గోమాస దాగయ్య, ప్రధాన కార్యదర్శి కోడిపే వెంకటి, నెన్నెల అధ్యక్షులు తాళ్ల మహేష్, ప్రధాన కార్యదర్శి దుర్గం శ్రీకాంత్, బెల్లంపల్లి అధ్యక్షులు సాగాల లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్, వేమనపల్లి కాయిత సంతోష్, ప్రధాన కార్యదర్శి దొంతుల శ్రీకాంత్, భీమిని అధ్యక్షులు కళ్యాణం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి జంగపెల్లి ప్రవీణ్, తాండూర్ అధ్యక్షులు వాసాల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి బుద్దార్తి స్వామి లను నియమించారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాజిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

తెలుగు వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 1)



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (జనవరి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు. రాస్తా రోకోలు,నిరసనల,ర్యాలిలు. పబ్లిక్ మీటింగ్ లుసభలు. సమావేశాలు నిర్వహించరాదని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జె వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# జన్నారం మండల బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ అధ్యక్షుడిగా కామన్ పల్లి గ్రామానికి చెందిన జునుగురు గణేష్ నియామకం

●పనిచేసే ప్రతి కార్యకర్తకు తప్పక గుర్తింపు ఉంటుంది
●ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్

ఖానాపూర్ నియోజకవర్గం తెలుగు వెలుగు న్యూస్ జనవరి 01



పార్టీ కోసం పనిచేసే కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అని భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు గురువారం రోజున ఖానాపూర్ పట్టణం లోని బి ఆర్ ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో జన్నారం మండలం కామన్ పల్లి గ్రామానికి చెందిన జునుగురు గణేష్ కి జన్నారం మండల బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడిగా బాధ్యతలను అప్పజెప్తూ దానికి సంబంధించిన నియామక పత్రాలను ఆయన అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో పని చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు కార్యకర్తలందరూ పార్టీ కోసం కృషి చేయాలని కేసీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి ప్రతి ఒక్కరికి తెలియజేసేలా కృషి చేయాలన్నారు అనంతరం నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు లిఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ కి మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకత్వం అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో పార్టీ గెలుపు కోసం మరింత కృషి చేస్తామనని సోషల్ మీడియా మండల అధ్యక్షుడు జునుగురు గణేష్ తెలిపారు.

# ఎంపీడీవో కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు.

పినపాక, జనవరి 1,తెలుగు వెలుగు న్యూస్.



పినపాక ఎంపీడీవో కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు కార్యాలయం సిబ్బంది, సెక్రటరీలతో కలిసి నిర్వహించారు. గురువారం పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు, సూపర్డెంట్ శ్రీనివాసరావు కేక్ కట్ చేసి మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామపంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, కార్యాలయం సిబ్బంది ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# మాజీ మంత్రి హరీష్ రావు ని కలిసిన మాజీ కార్పొరేటర్...

మేడ్చల్ మల్కాజిగిరి, 01 జనవరి, తెలుగు వెలుగు న్యూస్



నూతన సంవత్సర సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావుని గురువారం మల్కాజిగిరి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, డివిజన్ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ భేటీ ఎంతో ఆత్మీయంగా, ప్రేరణాత్మక వాతావరణంలో సాగింది అని జగదీష్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో సుధాకర్, కోటేష్ , జనార్ధన్, శ్రీకాంత్, కిరణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
శుక్రవారం జనవరి 2, 2026

# సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో పవన్ కొత్త సినిమా



కొత్త ఆశలు.. అంచనాలతో సినీ తారలందరూ 2026కు స్వాగతం పలికారు. ఈ న్యూ ఇయర్‌కు పవన్ కల్యాణ్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెబుతూ గిఫ్ట్ ఇచ్చారు. ఆయన హీరోగా సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో ఒక సినిమా రానున్నట్లు నిర్మాత రామ్ తాళ్లూరి అధికారికంగా తెలిపారు. పవన్ కళ్యాణ్ పేరు పెట్టిన సంస్థ.. జైత్ర రామ్ మూవీస్ బ్యానర్‌పై ఈ సినిమా రానున్నట్లు పోస్టు పెట్టారు. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. ఇక ఈ ఏడాది ప్రతిఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలని, నటీనటుల ఖాతాల్లో హిట్‌లు పడాలని కోరుకుంటూ మూవీ టీమ్స్ కొత్త సినిమా పోస్టర్లను షేర్ చేశాయి. అగ్ర, యువ కథానాయకులకు సంబంధించిన కొత్త సినిమాల అప్‌డేట్‌లు, లుక్స్‌తో సినీ ప్రియులు నెట్టింట పండగ చేసుకుంటున్నారు.



# కొందరు నా ఫెయిల్యూర్ కోరుకుంటున్నారు

## రాజాసాబ్ డైరెక్టర్ మారుతి వ్యాఖ్య

సంక్రాంతి బరిలో నిలవనున్న 'ది రాజాసాబ్' ప్రచారంలో మారుతి బిజీగా ఉన్నారు. ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ హారర్ కామెడీ చిత్రం జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మారుతి ఒక ఆసక్తికర ప్రశ్నకు సమాధానమిచ్చారు. 'మీరు విజయం సాధించకూడదని కొందరు కోరుకుంటున్నారు. ఈ సినిమాకు కూడా ఆదరణ రాకూడదని అనుకుంటున్నారు. వాళ్లు అలా ఎందుకు ఆలోచిస్తున్నారు' అనే ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. తాను ఎదిగితే బిజీ అయిపోతానని కొందరు అలా భావిస్తున్నారని అన్నారు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు కోరుకుంటారు. పక్కింటి వాళ్లు కారు కొనుక్కుంటే దానికి ఏదైనా అవ్వాలని కోరుకోవచ్చు. ఈర్ష్య, అసూయ మానవ నైజం. నేను విజయం సాధించి ఎదిగితే వాళ్లకు దొరకనేమో అనే భయంతోనే అలా అనుకుంటారు. నేను ఇప్పుడు చిన్న సినిమాల ఈవెంట్లకు వెళ్తున్నాను. ఒకవేళ నాకు భారీ సక్సెస్ వస్తే అలా రానేమో అని వాళ్ల భయం. వాళ్లు అసూయ వల్ల అలా అనుకుంటున్నారు కానీ.. నేను అలా ఆలోచించేవాడిని కాదు. ఈసారి కథ చెబుదామని నా దగ్గరకు వస్తే నేను పట్టించుకోనేమో.. అదే ఫెయిల్ అయితే మనల్ని చూస్తాడని వాళ్లు అనుకుంటున్నారని మారుతి అన్నారు. 'ది రాజాసాబ్' తర్వాత చిన్న సినిమా తీయాలనుకుంటే తీస్తాను. చాలా కథలు ఉన్నాయి. అగ్ర నటుడితో తీశాను కదా.. అన్నీ ఆ స్థాయిలోనే తెరకెక్కించాలి అనే కోరికలు లేవు. నాకు కథ ముఖ్యం. ఏ హీరో సెట్ అవుతారు అనుకుంటే ఆయనతో తీస్తాను. ఎప్పుడూ పని ఉండాలని మాత్రం కోరుకుంటానని చెప్పారు.

# స్పిరిట్ నుంచి ప్రభాస్ లుక్ విడుదల




ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' నూతన సంవత్సరం సందర్భంగా డార్లింగ్ అభిమానులకు దర్శకుడు సందీప్ అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. మూవీలోని ప్రభాస్ లుక్‌ను విడుదల చేశారు. ఇప్పటివరకూ తెరపై చూడని సరికొత్త అవతారంలో ప్రభాస్ కనిపించారు. ఒళ్లంతా గాయాలతో కమిలిపోయి ఉండగా, బ్యాండ్-ఎయిడ్‌లు కట్టుకుని ప్రభాస్ వెనక్కి తిరిగి నిలబడ్డారు. ఆయన ముందు త్రిప్తి దిమ్రి నిలబడి ఉంది. రా అండ్ రస్టిక్‌గా ఉన్న ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. చూడడానికి 'యానిమల్'లో రణ్‌బీర్ పాత్ర ఛాయలు కనిపిస్తున్నా, ప్రభాస్ కటౌట్ కావడంతో అంతకు మించిన హైఓల్టేజ్ యాక్షన్ చూపించబోతున్నట్లు అర్థమవుతోంది. 'ఇండియన్ సినిమా.. మీ ఆజానుబాహుడు/ఆజానుబాహు'ను చూడండి. హ్యాపీ న్యూఇయర్ 2026' అని సందీప్ వంగా పేర్కొన్నారు. 'మీరు ఇప్పటివరకూ ఉన్న దానిని ప్రేమించారు. ఇక నుంచి మీకు తెలియనిదానితో ప్రేమలో పడండి' అని టీమ్ పేర్కొంది. ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. సినిమా ప్రారంభం సందర్భంగా 'సౌండ్ స్టోరీ' పేరుతో ఓ ఆడియో టీజర్‌ని విడుదల చేసింది చిత్రబృందం. ప్రభాస్ అకాడమీ టాపర్ అయిన ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నట్టు తెలుస్తోంది. పోలీసు అధికారి అయినా రిమాండ్ ఖైదీగా జైలుకు వెళ్లాల్సి వస్తుంది. అక్కడ జైలర్‌గా ఉన్న ప్రకాశ్‌రాజ్‌కీ, ప్రభాస్‌కీ మధ్య సంభాషణ టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. ముఖ్యంగా ద్వితీయార్థంలో ఇందుకు సంబంధించిన సన్నివేశాలు ప్రేక్షకులకు థ్రిల్ పంచుతాయని తెలుస్తోంది. ఇదే కథకు ప్రాణమని, మొత్తం సినిమాను మలుపు తిప్పే ఎపిసోడ్ అవుతుందని అంటున్నారు. దీనిపై స్పష్టత రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. ఇక ఇందులో త్రిప్తి దిమ్రి కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. టి - సిరీస్, భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్ సంస్థలపై ప్రణయ్‌రెడ్డి వంగా, భూషణ్‌కుమార్, క్రిషన్‌కుమార్ నిర్మిస్తున్నారు.




# సంక్రాంతి బరిలో అనగనగా ఒక రాజు అందరూ ఆదరించాలన్న నవీన్ పోలిశెట్టి

'సంక్రాంతి సినిమా అంటేనే వినోదం. అందుకే కడుపుబ్బా నవ్వించే మా 'అనగనగా ఒక రాజు' చిత్రాన్ని పండక్కి విడుదల చేస్తున్నాం. దీన్ని కుటుంబ సమేతంగా చూసి ఆనందించాలని కోరుతున్నాం' అని కథానాయకుడు నవీన్ పొలిశెట్టి అన్నారు. మీనాక్షి చౌదరి జంటగా నటించిన ఈ చిత్రాన్ని మారి తెరకెక్కించారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. 'వరుసగా మూడు విజయాల తర్వాత అదే ఉత్సాహంలో అందరి ముందుకు మరో అదిరిపోయే చిత్రం తీసుకొద్దామనుకున్నా. కానీ, ఓ యాక్సిడెంట్ వల్ల కొన్ని నెలలు చిత్రీకరణకు దూరమయ్యా. మానసికంగా, శారీరకంగా కోలుకోవడానికి చాలా టైమ్ పట్టింది. ఆ సమయంలోనే మా బృందంతో కలిసి 'అనగనగా ఒక రాజు' కథ రాసుకున్నా. గత ఫిబ్రవరిలో చిత్రీకరణ ప్రారంభించా. అందరి ప్రేమతో ఆరు నెలల్లోనే సరదాగా షూట్ పూర్తి చేసేశాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఇంతటి వినోదాత్మక చిత్రాన్ని పండక్కి విడుదల చేయడమే కరెక్ట్ అనుకున్నాం. ఒకప్పుడు నేను ఏ హీరోల సినిమాలకైతే థియేటర్లకు వెళ్లి సినిమా చూసేవాడినో.. ఇప్పుడు ఆ అభిమాన హీరోల సినిమాలతో పాటు నా చిత్రం విడుదల కానుండటం సంతోషంగా ఉంది. ఈ పండక్కి విడుదలవుతున్న అన్ని చిత్రాలు విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఇన్ని మంచి సినిమాలతో ఈసారి సంక్రాంతి నిజంగానే తెలుగు ప్రేక్షకులకు సినిమా పండగను తీసుకొచ్చింది' అన్నారు. 'ఇదొక మంచి కుటుంబ కథా చిత్రం. దీన్ని అందరూ ఆదరించాలని కోరుతున్నా' అంది నటి మీనాక్షి చౌదరి.



# మోడ్రన్ గంగ

'కేజీఎఫ్' విజయాల తర్వాత కథానాయకుడు యశ్ నుంచి రానున్న పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాని గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్నారు. నయనతార ఈ చిత్రంలో గంగ అనే శక్తిమంతమైన పాత్రలో అలరించనుంది. ఈ విషయాన్ని బుధవారం అధికారికంగా ప్రకటిస్తూ చిత్ర బ ృందం ఫస్ట్‌లుక్‌ని విడుదల చేసింది. నయన్ అందులో మోడ్రన్ డ్రెస్‌లో గన్ పట్టుకుని స్టైలిష్‌గా నడిచొస్తూ కనిపించింది. ఈ సందరరేగా దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ మాట్లాడుతూ.. "ప్రేక్షకులు నయన్‌ని ఇప్పటి వరకు చూడనటువంటి విభిన్నమైన పాత్రలో చూడబోతున్నారు. నిజాయతీతో పాటు భావోద్వేగాలు నిండిన లోతైన పాత్రగా ఆమె చేసిన గంగ పాత్ర కనిపిస్తుంది" అన్నారు. ఇక ఈ సినిమాలో నదియాగా కియారా, ఎలిజబెత్‌గా హ్యూమా ఖురేషీ కనిపించనున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ మార్చి 19న థియేటర్లలోకి రానుంది.




# సైకలాజికల్ హారర్ మూవీ 'హనీ'

నవీన్ చంద్ర, దివ్య పిళ్ళై కీలక పాత్రల్లో నటిస్తున్న లేటెస్ట్ సైకలాజికల్ హారర్ మూవీ 'హనీ'. శేఖర్ స్టూడియోస్ సమర్పణలో క్షుం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మాణంలో దర్శకుడు కరుణ కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రియల్ లైఫ్‌లో జరిగిన పలు సంఘటనలను ఆధారంగా చేసుకుని రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే ఆసక్తికరమైన బజ్‌ను క్రియేట్ చేస్తోంది. న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ నేడు 'హనీ' మూవీ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ విడుదలైనప్పటి నుంచే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు, డార్క్ సైకలాజికల్ ఎలిమెంట్స్‌ను కలగలిపి, ప్రేక్షకులను భయపెట్టే విధంగా ఈ సినిమాను తెరకెక్కించినట్లు గ్లింప్స్ ద్వారా స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా కథను రూపొందించడం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. గ్లింప్స్‌లో కనిపించే విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాత్రల ప్రవర్తన అన్ని కలిసి ఓ డిస్టర్బింగ్, మిస్టీరియస్ వాతావరణాన్ని క్రియేట్ చేస్తున్నాయి. నవీన్ చంద్ర పాత్ర చాలా డిఫరెంట్ షేడ్స్‌తో ఉండబోతుందని, దివ్య పి÷-లళై క్యారెక్టర్ కథలో కీలక మలుపులు తిప్పబోతుందనే సంకేతాలు గ్లింప్స్‌లో కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో దివి, రాజా రవీంద్ర, బేబీ జయన్ని, బేబీ జయత్రి తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు కరుణ కుమార్ గతంలో రియలిస్టిక్ టచ్‌తో కథలను చెప్పిన అనుభవాన్ని ఈసారి హారర్ జానర్‌లో ఎలా చూపించబోతున్నారనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది.'హనీ' సినిమా ఫిబ్రవరి 6న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హారర్ సినిమాలకి కరెక్ట్ సీజన్‌లో ఈ సినిమా రావడంతో మంచి రెస్పాన్స్ వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.